www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 74 బుధవారం, జూలై 29, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## ప్రశ్నపత్రాల లీకేజీలకు కారకులను
# కఠినంగా శిక్షించాలి

- అప్పట్లో గ్లోబరీనాపై చర్యలు తీసుకోకపోవడంతో సమస్య
- గ్లోబరీనా అక్రమాలు సీబీఎస్ఈకీ విస్తరించాయి
- కేసీఆర్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.8 వేల కోట్లు
- ఇకనుంచి సకాలంలో ఫీజుల చెల్లింపునకు చర్యలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి



**న్యూఢిల్లీ,జూలై 28 ):** ప్రశ్నపత్రాల లీకేజీలకు కారణమైన వాళ్లను కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డి అన్నారు. పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించినప్పుడు పెద్దగా సమస్యలు లేవని, ఆఫ్‌లైన్‌లో నిర్వహించినప్పుడే సమస్యలు వస్తున్నాయన్నారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. అనుమతి లేకుండానే దేశంలో కోచింగ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, అవి ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వడానికి వేదికలుగా మారుతు న్నాయని సీఎం విమర్శించారు. ఈ విషయంలోజాతీయస్థాయిలో ఒక విధానాన్ని రూపొందించాల్సిన అవసరమున్నదని సీఎం అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీల మీద ఆధిపత్యం చెలాయించాలనే ప్రయత్నాన్ని కేంద్రం మానుకోవాలని సీఎం సూచించారు. విద్యను వీలైనంతవరకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంచితే తప్పిదాలకు అవకాశం తక్కువగా ఉంటుందని, ఈ అంశంపై పార్లమెంట్ చర్చ జరగాల్సి ఉందన్నారు. సభలో చర్చ జరిగితే రాహుల్ గాంధీ అన్ని అంశాలపై మాట్లాడతారని సీఎం తెలిపారు. ప్రశ్నాపత్రాలలీకేజీల నివారణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసే చట్టాన్ని మిగతా2లో...


2లో

## హామీల అమలులో
# కమిటీలదే కీలక పాత్ర

- హామీలు అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత వారితే
- హామీల అమలు కమిటీల సమావేశంలో స్పీకర్ ప్రసాద్ కుమార్

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్


2లో



## నిరసనకారులపై
# చర్యలు వద్దు

- మైనర్లు, నేరచరిత లేని వారిని వదిలేయండి
- విద్యార్థులపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని ఆదేశం

**న్యూఢిల్లీ,జూలై 28 :** పరీక్ష పేపర్ లీకేజీలపై దేశవ్యాప్తంగా జరిగిన నిరసనల్లో అరెస్టయిన విద్యార్థుల విషయంలో సుప్రీంకోర్టు మంగళవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. 18 ఏళ్లలోపు మైనర్లు, అలాగే ఎలాంటి నేరచరిత్ర లేని విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. కాక్రోచ్ జనతా పార్టీ నేతృత్వంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ సహా పలు రాష్ట్రాల్లో జరిగిన ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లకు సంబంధించి, వారిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని అత్యున్నత న్యాయస్థానం తన తాత్కాలిక ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది నీట్ పరీక్ష పేపర్ లీక్ అంశంపై దేశవ్యాప్తంగా సాగిన నిరసనల సమయంలో, విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్, దౌర్జన్యాలపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఘటనలకు మిగతా2లో...



## రైతుకు సాంకేతికత చేరవేయడమే లక్ష్యం

- వందఎపిసోడ్లు పూర్తి చేసుకున్న రైతునేస్తం
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**హైదరాబాద్,జూలై 28 :** రైతు చెంతకు నూతన సాంకేతికతే 'రైతునేస్తం' లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మిగతా2లో...

# పరీక్షల సంస్కరణల బిల్లుకు మద్దతు ఇస్తాం

- గతంలో జరిగిన తప్పులపై వివరణ ఇవ్వాల్సిందే
- మహిళా బిల్లుతో డీలిమిటేషన్ చేర్చి గందరగోళం చేస్తున్నారు
- అధికారంలోకి రాగానే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తాం
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**న్యూఢిల్లీ,జూలై 28 :** మంచి ఉద్దేశంతో పరీక్షల సంస్కరణల బిల్లు తీసుకొస్తే బీఆర్ఎస్ మద్దతు ఇచ్చి స్వాగతి స్తుందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొత్త బిల్లులు తీసుకు రావడానికి ముందు గత తప్పుల నుంచి ఏమి నేర్చుకుందో ప్రజలకు చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ఐదుసార్లు పేపర్ లీక్‌లు జరిగాయని.. అందులో ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా మూడుసార్లు జరిగాయని మిగతా2లో...



# లీక్ నిందితుల్ని శిక్షించాలి

● కోచింగ్ సెంటర్లపై దేశవ్యాప్త విధానం ఉండాలి ● యూనివర్సిటీలపై కేంద్రం ఆధిపత్యం వద్దు ● 'విద్య' రాష్ట్రాల పరిధిలోనే ఉండాలి ● కేంద్రం దాన్ని గుంజుకునే ప్రయత్నాలు మానాలి ● అధికారుల నియామకం రాష్ట్ర ప్రభుత్వ విచక్షణాధికారం ● ఢిల్లీలో మీడియాతో సీఎం ఏ రేవంత్ రెడ్డి ● 11.56 లక్షల ఇండ్లు ఇవ్వండి ● వీబీ గ్రామ్‌జీలో పది కొత్త పనులు చేర్చండి : కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో భేటీలో సీఎం విజ్ఞప్తి



**హైదరాబాద్,జూలై 28 :** ప్రశ్న పత్రాల లీకేజీలకు కారణమైనవాళ్లను కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించినప్పుడు పెద్దగా సమస్య లు లేవని, ఆఫ్‌లైన్ లోనే సమస్యలు వస్తున్నాయని అభిప్రాయ పడ్డారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం అక్కడే ఆయన విలేకరులతో మాట్లాడారు. అనుమతి లేకుండానే దేశంలో కోచింగ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నా యని, అవి ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వడానికి వేదికలుగా మారుతున్నాయని చెప్పారు. దీనిపై జాతీయ స్థాయిలో ఒక విధానాన్ని మిగతా2లో...

## భవిష్యత్‌లో పేపర్ లీకులకు
# అడ్డుకట్ట

యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మంత్రి జితేంద్ర సింగ్

లీకులకు పాల్పడితే పదేళ్ల జైలు..పది కోట్ల జరిమానా

గతంలో లీకులు జరిగినా చర్యలు తీసుకోని ప్రభుత్వాలు

లోక్‌సభలో బిల్లుపై చర్చలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్


2లో



## భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణంలో
# రీ-సర్వే కీలక ఘట్టం

● ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ గ్రామసభలు నిర్వహించాలి ● రీసర్వేకు కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి ● నిర్దేశిరచిన గడువులోగా రీసర్వే పూర్తి చేయాలి ● అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం

**హైదరాబాద్,జూలై 28 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రతి భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్ మిగతా2లో...

# ప్రశ్నపత్రాల లీకేజీలకు కారకులను కఠినంగా శిక్షించాలి

(మొదటి పేజీ తరువాయి)

చూసి తర్వాత రాష్ట్రంలో ఏం చేయాలనేదిచూస్తామని సీఎం ఒక ప్రశ్నకుబదులిచ్చారు. యూపీఎస్సీ విధానంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టడంతోనే తాము పారదర్శకంగా పరీక్షలను నిర్వహించామని సీఎం తెలిపారు. విద్యార్థులకు నష్టం వాటిల్లకుండా, వారికి నమ్మకం, విశ్వాసం కలిగించేలా పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సీఎం చెప్పారు. గ్లోబరీనావటి సంస్థలు నాడు అక్రమాలకు పాల్పడినా గత ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో వాళ్లు సీబీఎస్ఈ పరీక్షలవరకు విస్తరించి, వాటిని గందరగోళంచేశారని సీఎం విమర్శించారు. ఇలాంటి సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి పనుల విషయంలో సమస్యలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారానికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలోపరిస్థితుల పరిశీలనకు క్షేత్రస్థాయి పర్యటనకు రావాలని కేంద్ర మంత్రిని ఆహ్వానించినట్లు సీఎం తెలిపారు. ఫీజురీయింబర్స్‌మెంట్ కు సంబంధించి కేసీఆర్ ప్రభుత్వం రూ.8వేల కోట్లను బకాయిలను పెట్టి పోయిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎలాంటి వసతులు లేకుండా, దొంగ లెక్కలు చూపించి ఫీజు రీయింబర్స్‌మెంట్‌కొట్టేయాలనుకునే సంస్థలమీద విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ సాగుతోందని సీఎం తెలిపారు. సక్రమంగా ఉన్న వాళ్లకు బకాయిలుచెల్లిస్తామని ఓ ప్రశ్నకు సీఎం బదులిచ్చారు. కేసీఆర్ పెట్టిన బకాయిలే తమకు భారంగా మారాయన్నారు. తాము ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదన్నట్లుగా, మా ప్రభుత్వం కారణమన్నట్లుగా బీఆర్ఎస్ భ్రమలు కల్పించే ప్రయత్నం చేస్తోందని, దానికి బీజేపీవంతపాడుతోందని సీఎం మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫీజు బకాయిలపై బీజేపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య ఎందుకు మాట్లాడడం లేదని సీఎం ప్రశ్నించారు. కూటమిప్రభుత్వం ఉన్న ఏపీలో 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయించిన తర్వాత తెలంగాణలో డిమాండ్ చేస్తే బాగుంటుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రామచందర్‌రావు, ఆర్.కృష్ణయ్యలకు సూచిస్తున్ ట్లు సీఎం తెలిపారు. గత ప్రభుత్వం బకాయిలే తమకు భారంగా మారాయని, అయినా అన్ని సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని సీఎం అన్నారు. భవిష్యత్తులో ఏ సంవత్సరానికి సంబంధించిన ఫీజుల మొత్తం అదే సంవత్సరంలో పూర్తిగా చెల్లిస్తామని, అడ్వాన్స్‌డ్‌గా బ్యాంక్ ఖాతాల్లో వేస్తామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రూ.2,200 నుంచి రూ.2,400 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కుఅవసరమవుతాయని సీఎం అన్నారు. క్రమంతప్పకుండా వాటిని చెల్లించేందుకు తమప్రభుత్వం ప్రణాళికలు రచించుకుందని, భవిష్యత్తులో ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్య రాష్ట్రంలో ఉండదని సీఎం స్పష్టం చేశారు.

# హామీల అమలులో కమిటీలదే కీలక పాత్ర

**హైదరాబాద్,జూలై 28 :** పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ హామీల అమలు కమిటీల పాత్ర చాలా గొప్పదని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శాసనసభ సమావేశాల సందర్భంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విదంగా చూడాల్సిన బాధ్యత హామీల కమిటీదని అన్నారు.
ఆవిధంగా పనిచేయా లని సూచిస్తున్నాను.
నియామాల కమిటీ శాసనసభ సక్రమమైన, సమర్ధవంతమైన ,ప్రజాస్వామ్య బద్ధమైన నిర్వాహణలో అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తుం దన్నారు.
శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో మంగళవారం శాసనసభ ప్రభుత్వ హామీల అమలు కమిటీ , శాసనసభ యొక్క నియమాల కమిటీ , శాసనసభ యొక్క నైతిక విలువల కమిటీల ప్రారంభ సమావేశం జరిగింది.
శాసన సభాపతిగడ్డం ప్రసాద్ కుమార్ , శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శాసనసభ హామీల అమలు కమిటీ చైర్మన్ పటోళ్ల సంజీవరెడ్డి, సభ్యులు జె. అనిరుధ్ రెడ్డి, జారే ఆదినారాయణలు హాజరయ్యారు.
రూల్స్ కమిటీ సమావేశానికి కమిటీ సభ్యులు దానం నాగేందర్, తూడి మెఘారెడ్డి, భూక్యా మురళి నాయక్, హాజరయ్యారు.
శాసనసభ నైతిక విలువల కమిటీ చైర్మన్ రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ,కౌన్సిల్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అసెంబ్లీ సెక్రటరీ రేండ్ల తిరుపతి పాల్గొన్నారు.
రాగద్వేషాలకు అతీతంగా, నిష్పక్షపాతంగా కమిటీలు పనిచేయాలి. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ...శాసనసభలో సభ్యులకు మొదటిగా ఇచ్చేది రూల్స్ బుక్, దానికి అనుగుణంగా స్పీకర్ శాసనసభను నడుపుతారని అన్నారు. సభలో నియమాలను పాటించే విదంగా చూడడంతో పాటుగా, సభ హుందాతనాన్ని కాపాడడంలో విలువల కమిటీది కీలక పాత్ర అన్నారు.

# లీక్ నిందితుల్ని శిక్షించాలి

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. యూనివర్సిటీల మీద ఆధిపత్యం చెలాయించాలనే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు. విద్యను వీలైనంతవరకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంచితే తప్పిదాలకు అవకాశం తక్కువగా ఉంటుందనీ, దీనిపై పార్లమెంట్‌లో చర్చ జరగాల్సి ఉందన్నారు. సభలో చర్చ జరిగితే రాహుల్ గాంధీ అన్ని అంశాలపై మాట్లాడతారని తెలిపారు. ప్రశ్నాపత్రాల లీకేజీల నివారణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసే చట్టాన్ని చూసిన తర్వాత రాష్ట్రంలో ఏం చేయాలో నిర్ణయం తీసుకుంటామన్నారు. యూపీఎస్సీ విధానంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టడం వల్లే తాము రాష్ట్రంలో పారదర్శకంగా పరీక్షలను నిర్వహించామని వివరించారు. విద్యార్థులకు నష్టం వాటిల్లకుండా, వారికి నమ్మకం, విశ్వాసం కలిగించేలా పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. గతంలో ఇంటర్ సహా పలు పరీక్షా పేపర్ల లీకేజీలతో సంబంధం ఉన్న గ్లోబరీనా వంటి సంస్థలపై ఆనాటి సీఎం కేసీఆర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదనీ, దాని ఫలితంగా ఇప్పుడు ఆ అక్రమాలు సీబీఎస్ఈ పరీక్షల వరకు విస్తరించాయని విమర్శించారు. అలాంటి సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

**క్షేత్రస్థాయి పరిశీలనకు రండి : కేంద్ర మంత్రికి సీఎం ఆహ్వానం** ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి పనుల విషయంలో సమస్యలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారానికి ఆయన సానుకూలంగా స్పందించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో పరిస్థితుల పరిశీలనకు క్షేత్రస్థాయి పర్యటనకు రావాలని తాను కేంద్ర మంత్రిని ఆహ్వానించానని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కు సంబంధించి గత కేసీఆర్ ప్రభుత్వం రూ.8వేల కోట్లను బకాయిలను పెట్టి పోయిందని తెలిపారు. ఎలాంటి వసతులు లేకుండా, దొంగ లెక్కలు చూపించి ఫీజు రీయింబర్స్‌మెంట్ కొట్టేయాలనుకునే సంస్థలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ సాగుతోందని తెలిపారు. సక్రమంగా ఉన్నవాళ్లకు బకాయిలు చెల్లిస్తామని ఓ ప్రశ్నకు సీఎం బదులిచ్చారు. కేసీఆర్ పెట్టిన బకాయిలే తమకు భారంగా మారాయన్నారు. తాము ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదన్నట్లుగా, తమ ప్రభుత్వం కారణమన్న ట్లుగా బీఆర్ఎస్ భ్రమలు కల్పించే ప్రయత్నం చేస్తోందని, దానికి బీజేపీ వంతపాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. **ఏపీలో కోరండి** కూటమి ప్రభుత్వం ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయించిన తర్వాత తెలంగాణలో డిమాండ్ చేస్తే బాగుంటుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కే రామచందర్‌రావు, ఆర్.కృష్ణయ్యలకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. గత ప్రభుత్వ బకాయిలే తమకు భారంగా మారాయని, అయినా అన్ని సమస్యల్ని పరిష్కరించే ప్రయత్నం.

# పరీక్షల సంస్కరణల బిల్లుకు మద్దతు ఇస్తాం

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. ప్రస్తుతం దేశానికి జవాబుదారీతనం, పారదర్శకత , దీర్ఘకాలిక సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. డా. కె. రాధాకృష్ణన్ కమిటీ సిఫార్సుల అమలు ఏమైందో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే నందన్ నీలేకని కమిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నామని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఇప్పటికే పార్లమెంట్ ఆమోదించింది.. అయితే దానిని డీలిమిటేషన్‌తో ముడిపెట్టి రాజకీయ గందరగోళం సృష్టించారని విమర్శించారు. డీలిమిటేషన్‌పై ఇప్పటివరకు ప్రభుత్వం ప్రత్యేక బిల్లు తీసుకు రాలేదని వివరించారు. అందుకు ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ఉదాహరణ అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో లోక్‌సభ స్థానాలు పెంచాలని చట్టంలో ఉన్నప్పటికీ, 12 ఏళ్లుగా అవి అమలు కాలేదన్నారు. పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్నే అమలు చేయని ప్రభుత్వం.. కొత్త హామీలను ప్రజలు ఎలా నమ్ముతారని సందేహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి జనాభా లెక్కల తర్వాత లోక్‌సభ స్థానాల పునర్విభజన జరగాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 1971 జనాభా లెక్కల తర్వాత డీలిమిటేషన్‌ను నిలిపివేసి, ఆ తర్వాత వాజ్‌పేయి ప్రభుత్వం కూడా ఆ గడువును పొడిగించిందని వివరించారు. ఈ కాలంలో దక్షిణ భారత రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమర్థవంతంగా అమలు చేశాయని.. కానీ ఉత్తర భారతంలోని రాష్ట్రాల్లో జనాభా అధికంగా పెరిగిందని సోదాహరణగా తెలిపారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా స్పష్టత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈసందర్భంగా కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సోదరుడి ఇల్లు ఎఫ్‌టీఎల్‌లో ఉంటది. దాన్ని హైడ్రా ముట్టదు. రాష్ట్ర మంత్రులు వివేక్, శాసనమండలి చైర్మన్ గుత్తు సుఖేందర్ రెడ్డి, రాష్ట్రంలో ఇంకా కీలక నేతలు చాలా మంది బిల్డింగులన్నీ చెరువుల్లో, శిఖాల్లో ఉన్న వాటిని మాత్రం హైడ్రా ముట్టదని కేటీఆర్ అన్నారు. కబ్జాకోరులని ముఖ్యమంత్రి అంటున్నరు. అందరికంటే పెద్ద కబ్జాకోరులే మీ అన్నదమ్ములు కదా.. అందరికంటే ఎక్కువ ఆస్తి దోస్తున్నది.. అందరికంటే ఎక్కువ విధ్వంసం చేస్తున్నది మీ మంత్రులు కదా..? కోటి ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టింది నీ మంత్రులు కాదా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం దిగిపోయిన నాడు రాష్ట్రంలో నిషేధిత భూముల ఎంతంటే మొత్తం 16 లక్షల ఎకరాలు.. ఇవాళ అది కోటి ఎకరాలకు చేరుకుంది. ఏ కారణం చేత కోటి ఎకరాలు పెడుతున్నరు. 30 శాతం కమిషన్ తీసుకోవడం లేదా..? మీ మంత్రులు.. అని ప్రశ్నించారు.

# భవిష్యత్‌లో పేపర్ లీకులకు అడ్డుకట్ట

**న్యూఢిల్లీ,జూలై 28 :** భవిష్యత్‌లో పేపర్ లీక్‌లు అరికట్టేందుకే యాంటీ పేపర్ లీక్ బిల్లును తీసుకువస్తున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. మంగళవారం యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చలో మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఈ చట్టం ఒక మైలురాయిగా నిలుస్తుందని జితేంద్ర సింగ్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్ కోసం మోదీ కృషి చేస్తున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనూ ఆర్ఆర్‌బీ పేపర్ లీక్ అయ్యిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నోసార్లు పరీక్షా పత్రాలు లీకయ్యాయని మండిపడ్డారు. అయితే పరీక్షల నిర్వహణలో సంస్కరణలను కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు. 2010లో ఎన్‌టిఏ ఏర్పాటు విజ్ఞప్తిని కాంగ్రెస్ పట్టించుకోలేదని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నీట్ పరీక్షా పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. తన పదవికి రాజీనామా చేశారు. పేపర్ల లీకులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. అందుకోసం 2024 నాటి ప్రవేశ పరీక్షల చట్ట సవరణ బిల్లును సోమవారం లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో విద్యార్థులు, యువత పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి పేపర్ లీక్ నిరోధక బిల్లు నిదర్శనమని జితేంద్రసింగ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ ఇటువంటి ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. ఇవి క్రమంగా వ్యవస్థాగత నేరాలుగా మారాయని, వీటిని అరికట్టేందుకే చట్టంలో మార్పులు చేస్తున్నామని సభకు వివరించారు. 2009, 2011లో ఎన్నో పేపర్‌లు లీకయ్యాయి. 2012లో ఎయిమ్స్ ప్రవేశ పరీక్ష పేపర్ లీక్ అయ్యింది. యూపీ, తమిళనాడుల్లోనూ ఈ ఘటనలు చోటుచేసు కున్నాయి. ఎన్నో ప్రవేశ, ఉద్యోగ నియామక పరీక్షల పేపర్లు లీక్ అయ్యాయి. వీటిని అరికట్టేందుకు 1992, 2010లోనూ ప్రయత్నాలు జరిగాయి. అయితే, అవి ఎందుకు పూర్తి కాలేదో నాటి పాలకులే సమాధానం చెప్పాలి. క్రమంగా ఇవి వ్యవస్థాగత నేరాలుగా మారాయి. ఇటీవల నీట్ పేపర్ లీక్ విషయం తెలియగానే ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇటువంటి నేరాలను అరికట్టేందుకు ప్రస్తుతం తీసుకొచ్చిన బిల్లు ఎంతో ఉపయోగకరం. నిందితులను కఠినంగా శిక్షించేందుకు బిల్లులో నిబంధనలు రూపొందించాం. దోషులకు శిక్షలను పదేళ్లకు పెంచాం. లీకేజీ గ్యాంగ్‌లకు జరిమానాను రూ.కోటి నుంచి రూ.10 కోట్లకు పెంచాం. కేసుల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేశాం అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# నిరసనకారులపై చర్యలు వద్దు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన పిటిషన్లపై విచారణ సందర్భంగా, అత్యున్నత న్యాయస్థానం పోలీసుల తీరును తప్పుబట్టింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును రాజ్యాంగం కల్పించిందని గుర్తుచేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. 'నిర్దోషులపై అతిక్రమణలు, దౌర్జన్యాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టం ఊరుకోదు, తన పని తాను చేసుకుపోతుంది' అని ధర్మాసనం హెచ్చరించింది. ఈ ఘటనలపై 'స్వతంత్ర విచారణ' జరగాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. 'బాధ్యులను తేల్చనప్పుడు, విచారణకు అర్థమే లేదు' అని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు తెలుపడం పౌరుల ప్రాథమిక హక్కు అని అత్యున్నత కోర్టు స్పష్టం చేసింది. నీట్ పరీక్షలో అక్రమాలపై న్యాయం కోరుతూ విద్యార్థులు ఆందోళనలు చేస్తున్న తరుణంలో, వారిపై బలాన్ని ప్రయోగించడం సరికాదని కోర్టు భావించింది. ఈ ఆందోళనల సమయంలో విద్యార్థులపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, గాయపడిన పోలీసుల రక్షణ, వారి భద్రతా పరికరాల గురించి కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని కోర్టు పేర్కొంది. శాంతిభద్రతల నిర్వహణ అనేది ద్వితీయ ప్రాధాన్యం కాకూడదని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా వివిధ సందర్భాల్లో జరుగుతున్న నిరసనల సమయంలో శాంతిభద్రతల నిర్వహణకు, అల్లర్లను అదుపు చేయడానికి సంబంధించి ఒకే విధమైన ప్రొటోకాల్ అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. వేర్వేరు ప్రాంతాల్లో పోలీసులు వేర్వేరుగా ప్రవర్తించడం సరికాదని, నిర్దిష్ట నియమావళి ఉండాలని సూచించింది.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**హైదరాబాద్,జూలై 28 :**రాబోయే రెండు, మూడు రోజుల్లో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని కేంద్ర వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు, వ్యవసాయ ప్రత్యామ్నాయ ప్రణాళిక, వనమహోత్సవం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్.పీ లతో మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఐదు, ఆరు జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదు కాగా 26 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందన్నారు. వ్యవసాయ శాఖ రూపొందించిన ప్రత్యామ్నాయ ప్రణాళికలో భాగంగా జిల్లాల్లో విత్తన మేళాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల విషయంలో ఏవిధమైన సహాయం కావాలన్నా అందించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని సిఎస్ తెలిపారు. కాగా, రానున్న రెండు రోజుల్లో రాష్ట్రంలో విస్తృత స్థాయిలో కురుస్తాయన్న భారత వాతావరణ శాఖ తాజా సూచనల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు.ప్రధానంగా, వివిధ శాఖలతో సమన్వయంతో పని చేయాలన్నారు. భద్రాచలం, ములుగు, నిర్మల్ జిల్లాలలో ఎన్‌డిఆర్‌ఎఫ్ ఈ బృందాలను అందుబాటులో ఉంచామన్నారు. హైదరాబాద్, ఇతర ప్రధాన కేంద్రాల్లో ఉన్న ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను కూడా అవసరం ఉన్న చోటుకు తరలిస్తామన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్,కార్యదర్శులు దాసరి హరిచందన, సురేంద్ర మోహన్ పాల్గొన్నారు.

# రైతుకు సాంకేతికత చేరవేయడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం రైతునేస్తం 100వ ఎపిసోడ్‌ను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. రైతు - శాస్త్రవేత్త - అధికారుల అనుసంధానానికి దేశంలోనే తొలి డిజిటల్ వేదిక రైతునేస్తమని అన్నారు. 2024 మార్చి 6న ప్రారంభమైన రైతునేస్తం.. నేడు 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకుందని తెలిపారు. ఇప్పటివరకు 27.30 లక్షల మందికి పైగా రైతులకు ప్రయోజనం చేకూరినట్లు వెల్లడించారు.

ప్రతి మంగళవారం రైతుల ప్రశ్నలకు ప్రత్యక్షంగా శాస్త్రవేత్తలు సమాధానాలు ఇస్తున్నారని మంత్రి తెలిపారు. ఎల్-నినో సవాళ్లను ఎదుర్కోవడంలో రైతునేస్తం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయిల్ పామ్, ఉద్యాన, తక్కువ నీటితో సాగయ్యే పంటలపై దృష్టి సారించాలన్నారు. జులైలో 27 శాతం వర్షపాతం లోటు నమోదైందని వెల్లడించారు. ఆగస్టు 10 ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. భూగర్భ జలాల సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు అందించాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వివిధ జిల్లాలకు చెందిన ఆదర్శ రైతులను మంత్రి సన్మానించారు.

# భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణంలో రీ-సర్వే కీలక ఘట్టం

(మొదటి పేజీ తరువాయి)

గుర్తింపు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో రీ-సర్వే జరుగుతున్న గ్రామాల్లో పురోగతి, ప్రజల స్పందన, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ, సర్వే అధికారులతో మీక్షించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో జిల్లాకు 70 గ్రామాల చొప్పున ఎంపిక చేసిన 2,240 గ్రామాల్లో రీ-సర్వే కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఈ రీసర్వేపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించాలని, రీ-సర్వే వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు, భూ యజమానులకు వివరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని తెలిపారు. రీ-సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, ప్రజలు వ్యక్తం చేసే సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని మంత్రి గారు ఆదేశించారు.

భూముల హద్దుల నిర్ధారణలో పారదర్శకత పాటిస్తూ ప్రతి దశలో ప్రజలను భాగస్వాములుగా చేయాలని సూచించారు. రీ-సర్వే పనులను కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని, వారానికోసారి పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని చెప్పారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది కుటుంబ జీవనాధారమని పేర్కొన్న మంత్రి, దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రీ-సర్వే చేపట్టిందన్నారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతికత తో శాస్త్రీయ పద్ధతిలో సర్వే నిర్వహించడం వల్ల ప్రతి కమతానికి ఖచ్చితమైన హద్దులు నిర్ణయించబడ తాయని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి, భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా భూముల యాజమాన్యంపై శాశ్వత స్పష్టత ఏర్పడుతుందని మంత్రి తెలిపారు.
దీనివల్ల భూ రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు మరింత పారదర్శకంగా, వేగవంతంగా జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు కేవలం ప్రభుత్వ విధిగా కాకుండా ప్రజల జీవితాలను ప్రభావితం చేసే కీలక బాధ్యతగా భావించి అంకితభావంతో పనిచేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. ప్రభుత్వం నిర్దేశిరచిన లక్ష్యాల మేరకు రీ-సర్వేను విజయవంతంగా పూర్తి చేసి, భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. నక్షా లేని 373 గ్రామాల్లో కూడా రీసర్వే చురుకుగా సాగుతోందని వీలైనంత త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆయా గ్రామాల్లో అధికారులు సర్వేకు వెళ్లినప్పుడు ముందుగానే పట్టాదారులకు విధిగా నోటీసులు ఇవ్వాలని అదేవిధంగా ఆ గ్రామంలో ప్రభుత్వ భూములకు మార్కింగ్ చేయాలని గ్రామకంఠం హద్దులను నిర్ణయించిన తర్వాతే సర్వే చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారు సంతృప్తి చెందేలా సర్వే చేపట్టాలని ఏది చేసినా ప్రజా కోణంలోనే చేయాలని అన్నారు.

# బాటిళ్లలో మూత్ర విసర్జన... వార్డుల్లో దుర్వాసన

●జిల్లా ప్రధాన ఆసుపత్రిలో అద్వాన్న పరిస్థితి
●పైప్ లైన్ లు జామ్ మరుగుదొడ్ల కు తాళాలు
●బాటిల్ల లో మూత్రం విసర్జన చేసి బయటపడేసే దుస్థితి
●ఆస్పత్రి నిర్వహణపై రోగుల అసహనం





**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జులై 28( పీపుల్స్ న్యూస్)**
జిల్లా ప్రధాన ఆసుపత్రి నిర్వహణ అధ్వానంగా మారింది. నెలల తరబడి మరుగుదొడ్ల పైపులైన్ లు మరమ్మతులు చేయకపోవడంతో ఆసుపత్రికి వచ్చే మహిళా రోగులు గత్యంతములేని పరిస్థితులు బాటిళ్లలో మూత్ర విసర్జన చేసి బయట పడేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రిలో మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా మారి, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చికిత్స కోసం ఆసుపత్రిలో చేరిన రోగులు ఆరోగ్య సమస్యలతో పాటు మరుగుదొడ్ల లేమితో అదనపు కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రిలోని పలు వార్డుల్లో ఉన్న మరుగుదొడ్లు పూర్తిగా జామ్ అయి పనిచేయకపోవడంతో పరిస్థితి దారుణంగా మారింది.బివార్డుల నుండి బయటకు వెళ్లలేని పరిస్థితుల్లో కొందరు రోగులు నీటి బాటిళ్లలోనే మూత్ర విసర్జన చేసి వాటిని బయట పడేస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.మరికొందరు రోగులు ఈ అసౌకర్యాల కారణంగా పూర్తిగా కోలుకోకముందే ఆసుపత్రి విడిచి ఇంటి ముఖం పడుతున్నారు. మరుగుదొడ్లలో నీటి సరఫరా లేకపోవడం, శుభ్రత లేకపోవడం వల్ల అక్కడికి వెళ్లడానికే భయపడుతున్నామని రోగులు చెబుతున్నారు.గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్‌లలో పైప్‌లైన్ సమస్యల కారణంగా మరుగుదొడ్లు పనిచేయడం లేదు. ఈ సమస్యపై గత నాలుగు నెలలుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి నిర్వహణ అస్తవ్యస్తంగా మారి ఇబ్బందులు పడుతున్న అధికార యంత్రాంగం చోద్యం చూస్తుందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి ఆసుపత్రిలో సుమారు 10 నుంచి 15 మరుగుదొడ్లకు మూడు నెలలుగా తాళాలు వేసారు దీంతో రోగులు, వారి బంధువులు మరుగుదొడ్ల అవసరాల కోసం ఆసుపత్రి బయటకు వెళ్లాల్సి వస్తోంది. పనిచేస్తున్న కొద్ది మరుగుదొడ్లలో కూడా నీటి సదుపాయం లేకపోవడంతో అవి వాడుకలో లేకపోతున్నాయి. దాంతో ఆసుపత్రి పరిసరాల్లో దుర్వాసన వ్యాపిస్తుంది.

**సులభ్ సముదాయలు నిర్మించాలి: అమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ నాగుల అరవింద్**
జిల్లా ప్రధాన ఆసుపత్రికి స్థానికులతో పాటు సమీప రాష్ట్రాల నుంచి కూడా రోగులు వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం తీవ్ర అసౌకర్యంగా మారింది. ఆసుపత్రి ప్రాంగణంలో ఆధునిక సులభ్ సముదాయం నిర్మిస్తే మహిళలు, పురుషులకు ఈ సమస్య నుంచి ఉపశమనం కలుగుతుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి మరుగుదొడ్ల మరమ్మత్తులు చేపట్టి, అవసరమైన సౌకర్యాలు కల్పించాలి.

# బాలానగర్ నూతన సీఐ గౌరీ ప్రశాంత్‌కు మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఘన సన్మానం



**బాలానగర్ జులై 29 ( పీపుల్స్ న్యూస్)**
సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ), సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు స్వీకరించిన గౌరీ ప్రశాంత్ ను బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బాలానగర్ డివిజన్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ చేపట్టే చర్యలకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు. ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించడంలో పోలీసు శాఖతో సమన్వయంతో పనిచేస్తామని పేర్కొన్నారు. నూతన సీఐ గౌరీ ప్రశాంత్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమర్థ వంతమైన పోలీసింగ్‌ను అందించి, ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని ఆకాంక్షిస్తూ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆడిట్ కి హాజరుకాని ప్రధానోపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ

**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 28 (పీపుల్స్ న్యూస్)**
ములుగు జిల్లాలోని పాఠశాలలు, కాంప్లెక్సు మండల విద్యా వనరుల కేంద్రాలకు జులై 24 వ తేదీన 2025-26 ఆర్థిక సంవత్సరం కోసం నిర్వహించబడినటువంటి ఆడిట్ కి హాజరు కాని ప్రధానోపాధ్యాయులు సంబంధిత విభాగ అధిపతులకు శోకజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు ఏ సిద్ధార్థ రెడ్డి తెలిపారు. ఆడిట్ కి హాజరుకాని వారిలో 24 పాఠశాలలు, మూడు కాంప్లెక్స్ పాఠశాలలు, మూడు మండల విద్యా వనరుల కేంద్రాలు, ఒక



కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం, రెండు పిఎం శ్రీ పాఠశాలలు ఉన్నాయని వారు తెలిపారు. షోకాజ్ నోటీసులు జారీ చేయబడిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు మూడు రోజులలోగా రాతపూర్వక వివరణ ఇవ్వాలని, లేనిచో వారిపై శాఖపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని వారు తెలిపారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని వేయి స్తంభాల దేవాలయంలో ప్రత్యేక పూజలు

●బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు
●భూక్య జంపన్న ఆధ్వర్యంలో ప్రత్యేక అర్చనలు.






**ములుగు , జిల్లా ప్రతినిధి జూలై 28(పీపుల్స్ న్యూస్)**
ఇటీవల గుండెపోటుకు గురై సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షిస్తూ హనుమకొండలోని చారిత్రాత్మక వేయి స్తంభాల దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో పూజా . ఆలయ అర్చకుల తో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి పెద్ది సుదర్శన్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన నాయకుడని, ఆయన ఆరోగ్యం త్వరగా మెరుగుపడి మళ్లీ ప్రజల మధ్యకు వచ్చి సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ క్లిష్ట సమయంలో పార్టీ శ్రేణులు, అభిమానులు ధైర్యంగా ఉండాలని, అందరి ఆశీస్సులు, ప్రార్థనలతో ఆయన త్వరగా కోలుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.పూజా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు పెద్ది సుదర్శన్ రెడ్డి దీర్ఘాయుష్షుతో ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ తీర్థప్రసాదాలను స్వీకరించరు.ఈ కార్యక్రమంలో నాతోపాటు జన్ను రాంబాబు మోహన్ రాజేష్ , నవీన్ ఉమేష్ శ్రీనివాస్ , రాజు ప్రశాంత్ , సంతోష్ నగేష్ సుందిలా సంతోష్ , దుర్గం నగేష్ కావేరి సిద్ధార్థ , శ్రీమంతు రాజేష్ , కొంద గొర్ల దీపక్ సును కాని రణదీర్ గోగుల సంతోష్ విజయ్ రెడ్డి విజయ్ యాదవ్ పాల్గొన్నారు.

# పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తా


●ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆశయాలకు అనుగుణంగా నడుస్తా
●తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షునిగా రెడ్డి తిరుపతి



**వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి జూలై 28 (పీపుల్స్ న్యూస్)**
పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ అభివృద్ధిలో నా వంతు కృషి చేస్తూ, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆశయాలకు అనుకూలంగా నడుస్తానని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నూతన మండల అధ్యక్షులు రెడ్డి తిరుపతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల కమిటీ నియామకం రాష్ట్ర కార్యదర్శి గట్ల రాజన్న ములుగు జిల్లా అధ్యక్షులు తవిటి దిలీప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి తిరుపతి మాట్లాడుతూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ గ్రామ గ్రామాన అభివృద్ధి చేయడంలో తన వంతు కృషి చేస్తానని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు మరింత బలోపేతం చేయడానికి ఎప్పుడూ ముందు ఉంటానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన మండల ఉపాధ్యక్షులుగా పందిరి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శిగా రెడ్డి ప్రవీణ్, మండల అధికార ప్రతినిధిగా ఎనబోతుల రమేష్, మండల కోశాధికారిగా గువ్వ రాజు, మండల కార్యదర్శిగా కస్తూరి సదాచారి, మండల సంయుక్త కార్యదర్శిగా కూరెల్ల భూషణ చారి, మండల ప్రచార కార్యదర్శిగా తడక రాజ్ కుమార్,మండల కార్యకర్తలుగా జనగాం రామచంద్రు, జనగాం నరేందర్ ను ఈ సందర్భంగా నియమించారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ పి ఉపాధ్యక్షురాలు సునీత, వినోద్, మనమ్మ,ఆజం షేక్,యాకన్న, వినీత్, విజయ్, తదితరులు పాల్గొన్నారు. తమను మండల కమిటీలు ఎన్నుకున్నందుకు రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు నూతన మండల కమిటీ సభ్యులు సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నూతన మండలి కమిటీ సభ్యులకు శాలువాలు, భోకె లతో సన్మానం చేశారు.

# తెలంగాణ సాధనలో జైపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

●వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు...
● ప్రజాసేవ, రాజకీయ విలువలు నేటి తరానికి ఆదర్శమని బండి రమేష్ వ్యాఖ్య




**బాలానగర్ జులై 29 ( పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసి, దేశ రాజకీయాల్లో విశిష్ట ముద్ర వేసిన మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి గారి సేవలు చిరస్మరణీయమని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ అన్నారు. జైపాల్ రెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి ఆధ్వర్యంలో బాలానగర్‌లోని వెంకటేశ్వర్ నగర్‌లో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండి రమేష్, జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడిన ఆయన, తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను జాతీయ స్థాయిలో బలంగా వినిపించడంలో జైపాల్ రెడ్డి గ పాత్ర అత్యంత కీలకమైందని పేర్కొన్నారు. పార్లమెంట్ వేదికగా తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు బలమైన స్వరంగా నిలిచి, రాష్ట్ర ఏర్పాటుకు అనుకూల వాతావరణం సృష్టించడంలో ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. అపారమైన రాజకీయ అనుభవం, లోతైన విశ్లేషణా సామర్థ్యం, ప్రజాస్వామ్య విలువల పట్ల అచంచల నిబద్ధతతో జైపాల్ రెడ్డి దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారని బండి రమేష్ కొనియాడారు. రాజకీయ చతురుడిగా, క్లిష్ట పరిస్థితుల్లోనూ సమర్థవంతమైన పరిష్కార మార్గాలను సూచించే నాయకుడిగా ఆయన అందరి మన్ననలు పొందారని చెప్పారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాజకీయాలను ప్రజాసేవకు అంకితం చేసిన మహోన్నత నాయకుడిగా జైపాల్ రెడ్డి ఎప్పటికీ గుర్తుండిపోతారని పేర్కొన్నారు. ఆయన ఆదర్శాలు, రాజకీయ విలువలు, ప్రజల పట్ల నిబద్ధత నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, అలాంటి మహానేతను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని బండి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జైపాల్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పుష్పా రెడ్డి, తూము సంతోష్, పులి బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు శివకుమార్ గౌడ్, చంద్ర, నాగార్జున, క్రాంతి, నర్సింగ్, రాము, రమణ, జ్యోతి, శ్రీనివాస్, ఎర్రవెల్లి అశోక్ చారి, పార్వతి, ముస్తఫా తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా యువత విజయం

## :- ఏఐటీయూసీ నేత గొడిశల నరేష్

**రామగుండం,జులై 28 (ప్రజా అక్షరం ప్రతినిధి):-** కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ యువత విద్యార్థుల సాధించిన విజయమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జీడికే లెవెన్ ఇంక్లైన్ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గొడిశల నరేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గత నెల రోజులుగా దేశవ్యాప్తంగా విద్యార్థులు యువత చేపట్టిన ఉద్యమాలకు కేంద్ర ప్రభుత్వం తలొగ్గి ఈ నిర్ణయం తీసుకోవడం ప్రజాస్వామ్య విజయానికి నిదర్శనం అని అన్నారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఇది కేవలం ఒక కేంద్ర మంత్రి రాజీనామా మాత్రమే కాదు తమ హక్కుల కోసం దేశవ్యాప్తంగా యువత విద్యార్థులు ఐక్యంగా చేసిన పోరాటానికి లభించిన ఫలితం అని యువత సంకల్పం ముందు ఎంతటి ప్రభుత్వం మైనా తలవంచాల్సిందేనని మరోసారి నిరూపితమైనదని పేర్కొన్నారు.విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం వారి భవిష్యత్తుతో చెలగాటం ఆడడం ఏ ప్రభుత్వానికి తగదని అయన అన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని బాధ్యతగా వ్యవహరించాలని,భవిష్యత్తులో విద్యార్థుల హక్కులకు భంగం కలిగించే నిర్ణయాలు తీసుకుంటే ఏఐటీయూసీ యూనియన్ యువతతో కలిసి పోరాటం చేస్తుందని హెచ్చరించారు.దేశవ్యాప్తంగా ఉద్యమించిన విద్యార్థులకు, యువతకు నరేష్ అభినందనలు తెలియజేశారు.

# ప్రాథమిక పాఠశాలకు స్మార్ట్ టీవీ బహుకరణ

**తుర్కపల్లి ,జూలై 28 ప్రజా అక్షరం న్యూస్**
తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు మూడవ వార్డు సభ్యులు రాగుల మహేశ్వరి మల్లేష్, జంగా విజయ్ లు స్మార్ట్ టీవీ ని బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కర్రె మాధవి కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ స్మార్ట్ టీవీ ద్వారా విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నాణ్యమైన విద్యను అందించే అవకాశం కలుగుతుందని అన్నారు. విద్యాభివృద్ధికి అందించిన ఈ సహాయం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని



అన్నారు సేవా భావం అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు .ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు

# రైతులకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

**తుర్కపల్లి మేజర్ న్యూస్;** రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని,పిఎసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ రైతులకు సూచించారు.మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మండల వ్యవసాయ అధికారిని ఉమా లు మాట్లాడుతూ,....ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వర్షాభావం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని మెట్ట పంటల సాగుకు




ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.రైతులు అధిక నీటి అవసరమున్న పంటలకు బదులు స్థానిక పరిస్థితులకు అనుకూలమైన వర్షాధార పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించవచ్చని అన్నారు . మండలంలో సాధారణ వర్షపాతం కంటే చాలా తక్కువ వర్షపాతం ఉన్నందున రైతులు వరి సాగు తగ్గిస్తే వచ్చే వేసవి కాలానికి నీటి ఎద్దడిని ఎదుర్కోగలమని అన్నారు. వర్షాభావ పరిస్థితుల వలన రైతులు సల్ఫర్ కాలికంగా ఉండే కందులు మినుములు కూరగాయలు వేయాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో విత్తనాలు పొందడంతో పాటు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ పంటల సాగు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పని గట్ల సుదర్శన్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, సర్పంచులు సోమోల వెంకటేశం, కర్రే మాధవి కరుణాకర్ గౌడ్, కవితా శ్రీనివాస్, సుధాకర్, సంతోష్ రెడ్డి, భూక్య రాజారాం నాయక్ ,పిఎసిఎస్ డైరెక్టర్ జాగిల్లపురం సత్తయ్య ,వ్యవసాయ విస్తరణ అధికారులు పృథ్వీ, ఉమారాణి, జెస్సీ, కావ్య, ఉద్యాన విస్తరణ అధికారి యాదగిరి, పిఎసిఎస్ సీఈఓ నారా రమేష్, రైతులు పాల్గొన్నారు

# కలెక్టర్ చొరవతో ఇద్దరు బాలకార్మికులకు విద్యాభాగ్యం..!

**ఇంద్రవెల్లి, జూలై 28:** బడి ఈడు పిల్లలందరూ చదువుకునేలా, పాఠశాలలో చేరేలా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టంగా చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. మంగళవారం ఇంద్రవెల్లి మండల పర్యటన సందర్భంగా.. బడిలో చేరని ఇద్దరు చిన్నారులను గుర్తించిన కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులను ఆదేశించడంతో వారికి విద్యాభాగ్యం కలిగింది.ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని సాయినగర్‌ల నివసిస్తున్న కమరే మల్లేష్ పవార్‌కు నలుగురు పిల్లలు. వీరిలో ఇద్దరు మాత్రమే పాఠశాలకు వెళ్తుండగా, మరో ఇద్దరు చిన్నారులు సునీత, సునీల్ తండ్రితో కలిసి వృత్తి పనులు చేస్తున్నారు. బాలకార్మికులుగా ఉన్న ఆ ఇద్దరిని గుర్తించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.. వెంటనే ఈ విషయాన్ని జిల్లా సంక్షేమ అధికారి మిల్కాకు తెలియజేశారు. ఈ ఇద్దరు చిన్నారులు పాఠశాలలో చేరేలా తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ శాఖ, ఐసీడీఎస్ అధికారులు కుటుంబాన్ని కలిసి తల్లిదండ్రులకు చదువు ప్రాధాన్యం వివరించారు. అనంతరం చిన్నారులు సునీతను ఇంద్రవెల్లి జెడ్పీహెచ్ఎస్‌లో 6వ తరగతిలో, సునీల్‌ను ఎంపీపీఎస్ ఇంద్రవెల్లిలో 5వ తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో బాల కార్మికులు, బడికి దూరమైన పిల్లలు ఉండకూడదనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు.ప్రతి చిన్నారికి విద్యను అభ్యసించే హక్కు ఉందని, తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఎక్కడైనా బడికి వెళ్లని పిల్లలు లేదా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్--1098కు సమాచారం అందించి వారి విద్యాభ్యాసానికి, బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రక్తదాతలే నిజమైన ప్రాణదాతలు..!

●నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

●రక్త దానం చేసిన ప్రముఖ జర్నలిస్ట్ అవుట మధు

**ఖమ్మం/నేలకొండపల్లి/జులై 28/(పీపుల్స్ న్యూస్)**
రక్తదానం.. ప్రాణరక్షణకు మహాదానం అనే సందేశాన్ని చాటుతూ నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం సేవాభావానికి ప్రతీకగా నిలిచింది.ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ మంగళ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాన్ని ఖమ్మం జిల్లా డీసీహెచ్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో రక్తమే ప్రాణాధారమని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు.శిబిరంలో చెన్నారం గ్రామానికి చెందిన విద్యావంతుడు జర్నలిస్ట్ అవుట మధు రక్తదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మన రక్తం మరొకరి గుండెల్లో ఆశను నింపుతుంది. మన చిన్న సేవ ఒక కుటుంబంలో పెద్ద సంతోషాన్ని తీసుకొస్తుంది. రక్తదానం చేసిన ప్రతిఒక్కరు ఒక ప్రాణాన్ని కాపాడిన ప్రాణదాతే. యువత ముందుకొచ్చి



నిరంతరం రక్తదానం చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, డాక్టర్ రాజేష్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాదాసు ఆదాం, సీవీఆర్ పాలేరు రిపోర్టర్ దుడ్డెల సంజయ్ తదితరులు పాల్గొని రక్తదాతలను అభినందించారు. రక్తం ఇస్తే తగ్గేది కాదు పెరిగేది మానవత్వం. రక్తదానం చేస్తే నిలిచేది పేరు కాదు నిలిచేది ఒక ప్రాణం అంటూ వైద్యులు, నిర్వాహకులు ప్రజలకు అవగాహన కల్పించారు.

# రామప్ప దేవాలయాన్ని సందర్శించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి 1962 బ్యాచ్ ఐఏఎస్ కాకి మాధవరావు











**(రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి జూలై 28 (పీపుల్స్ న్యూస్)**
1971 నుండి 1974 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్ గా సేవలందించారు అలాగే ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సునీత ఐఏఎస్ తెలంగాణ తొలి చీఫ్ సెక్రటరీ ప్రదీప్ చంద్ర వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు ఆలయ మండపంలో ఈ ఓ ఇమ్మడి భాస్కర్ వారికి శాలువాలతో సన్మానించారు అనంతరం వారికి ఆలయ చరిత్రను శిల్పకళా వైభవాన్ని వివరించిన టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ వారి వెంట ప్రొఫెసర్ పాండురంగారావు, అసిస్టెంట్ టూరిజం ఆఫీసర్ సూర్య కిరణ్, స్థానిక తహసిల్దార్ గిరిబాబు, ఆర్ ఐ రమేష్, టూరిస్ట్ పోలీసులు శ్రీకాంత్ దశరత్ ఆర్కియాలజీ సిబ్బంది టూరిజం సిబ్బంది ఉన్నారు



# నీట్ పేపర్ లీకేజీ బాధిత విద్యార్థులకు నివాళి.. సీపీఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన

**బాలానగర్ జులై 29 ( పీపుల్స్ న్యూస్)**
నీట్ పేపర్ లీకేజీ ఘటనల నేపథ్యంలో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కూకట్‌పల్లి మండలం శ్రీశ్రీ నగర్‌లో సోమవారం సీపీఐ నాయకులు కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూసాపేట్ సర్కిల్, బాలానగర్ డివిజన్‌లో ఉన్న శ్రీశ్రీ నగర్ సీపీఐ కార్యాల యం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల చిత్రప టాలకు నివాళు లర్పించి, కొవ్వొత్తులు వెలిగించి మౌనం పాటి ంచారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి మండలం సీపీఐ కార్యదర్శి జి. కృష్ణ మాట్లాడుతూ, నీట్ పరీక్షల్లో చోటుచేసుకున్న పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైందని అన్నారు. ఈ ఘటనలతో నిరాశకు గురై విద్యా ర్థులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని పేర్కొ న్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే ఇలాంటి ఘట నలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా పరీక్షల నిర్వ హణలో పూర్తి పారదర్శకత పాటిస్తూ, విద్యార్థుల్లో విశ్వాసాన్ని కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. మృతుల కుటుం బాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ నగర్ శాఖ కార్యదర్శి కె. మనోచారి, ఎం. దావీద్, చం ద్రమ్మ, ఉమాదేవి, గంగన్న, నరసింహ, కృష్ణచారి, కిష్టయ్యతో పా టు సీపీఐ నాయ కులు, కార్యకర్తలు పాల్గొని కొవ్వొత్తులతో నిర సన తెలియ జేశారు. విద్యార్థుల పట్ల సంఘీభావం ప్రకటిస్తూ న్యా యం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.



# నూతనంగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు అందించిన సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్

**- పెన్షన్లు మంజూరు చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కకు గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ వంశావతి రమేష్**

**(లక్ష్మీదేవిపేట )ములుగు జిల్లా ప్రతినిధి జూలై 28 (పీపుల్స్ న్యూస్)** వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామ పంచాయతీ ఆవరణం లో ఏర్పాటు చేసిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై 39 మందికి నూతనంగా చొరవ తీసుకొని మన గ్రామములో 39 మందికి పెన్షన్లు మంజూరు ఇప్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పెన్షన్లు వస్తాయని ఆగస్ట్ లో మన రాష్ట్ర మంత్రి సీతక్క రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్లు మంజూరు చేయడం







మంజూరైన పింఛన్లు లబ్ధిదారులకు అందించిన సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు పెన్షన్ల కోసం 2022 నుండి ఎదురు చూస్తున్న తరుణం లో రాష్ట్ర మంత్రి డాక్టర్ సీతక్క ప్రత్యేక జరిగిందని ప్రజా ప్రభుత్వం లో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని మన గ్రామములో ఇంకా దరఖాస్తు చేసుకోవచ్చు అని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు ఉప సర్పంచ్ కొండ తిరుపతి వార్డు సభ్యులు పొన్నం మౌనిక రాము గజవేణి అనిత ధనుంజయ,మూడు లీల గణ్య,గోస్కుల వినయ్,అంతటి రాము కడివేండి తిరుపతి సీనియర్ నాయకులుబండ్ల రాజయ్య చిర్ర వీరస్వామి తో పాటు తదితరులు పాల్గొన్నారు

# చేగుంట పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు - 19 ఏళ్ల చింటూ కోసం గాలింపు



**చేగుంట, (మాసాయిపేట )జూలై 28** మాసాయిపేట మండలం వెనుక తాండ, నడమితాండ గ్రామ పంచాయతీకి చెందిన మాలోత్ చింటూ వయసు 19 సంవత్సరాలు కులము లంబాడి యువకుడు రెండు రోజులుగా కనిపించకుండా పోయాడు.పుట్టు మూగ, చెవిటి మానసిక వైకల్యం కలిగిన చింటూ సోమవారం 27-07-2026 సాయంత్రం 5:00 గంటలకు వెనుక తాండలో ఐడియల్ స్కూల్ బస్సు ఎక్కి పెద్ద శివనూర్ బస్ స్టాప్ వద్ద దిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అక్కడి నుండి ఇంటికి రాలేదు.మంగళవారం నాడు 28-07-2026 చింటూ తండ్రి మాలోత్ కిమ్య కుమారుడు సంగ్య చేగుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్సై పి. భీక్య నాయక్ కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.పై యువకుడి ఆచూకీ తెలిసినవారు వెంటనే చేగుంట ఎస్సై పి. భీక్య నాయక్ 8712581724 నంబర్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# బీరంగూడ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలి

**- : అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి**





**అమీన్ పూర్, జూలై 28** సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని అమీన్ పూర్, బీరంగూడ డివిజన్ (270, 271) పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ... అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వందనపురి కాలనీ, ఎస్.ఎన్.ఐ కాలనీ, మారుతి నగర్ తదితర ప్రాంతాల్లో నిలిచిపోయిన సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ పనులను అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన జోనల్ కమిషనర్‌కు వివరించారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ సదుపాయాలు సరిగా లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వర్షాకాలంలో ఈ సమస్య మరింత జటిలంగా మారి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజల అత్యవసర అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ఈ అభివృద్ధి పనులకు త్వరగా నిధులు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు తాము నిరంతరం శ్రమిస్తామని శశిధర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సురేష్ నాయక్, కాలనీ ప్రెసిడెంట్, పలు కాలనీల సొసైటీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రజలకు నిత్యం ఇబ్బందికరంగా మారిన ఈ సమస్యలను అధికారులు ప్రత్యేక ప్రాధాన్యతగా తీసుకొని త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యం.

- ●జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.
- ●ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలి.
- ●రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క









**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 28 (పీపుల్స్ న్యూస్)** వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడమే ముఖ్య లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం ములుగు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ములుగు మండల సర్వసభ్య సమావేశంతో పాటు జలసిరి అవగాహన సదస్సుకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, గ్రామాల సమస్యలను మండల స్థాయిలో చర్చించి వెంటనే పరిష్కరించేందుకు మండల సర్వసభ్య సమావేశాలు సమర్థవంతమైన వేదికగా నిలుస్తాయని అన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి మండల సర్వసభ్య సమావేశాలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి అవసరమైన అంశాలపై చర్చించి పరిష్కార మార్గాలను రూపొందిస్తామని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు సమన్వయంతో పనిచేసి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు.ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం జలసిరి కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. “ఇంటింటికి ఇంకుడు గుంత -- ఊరి కోసం ఊటకుంట -- పంట కోసం పంటకుంట” అనే నినాదంతో ప్రతి గ్రామంలో వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేలా విస్తృతంగా పనులు చేపట్టాలని సూచించారు. నీటి ఎద్దడిని తగ్గించేందుకు జలసిరి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ మన ఇంటి సిరిగా భావించి భాగస్వాములు కావాలని కోరారు.రాబోయే రెండు రోజుల్లో గ్రామసభలు నిర్వహించి, ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గ్రామస్థాయిలోనే తీర్మానించుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ భవనాలు, మహిళా సంఘాల భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, రైతుల పొలాల్లో వ్యక్తిగత ఆస్తుల అభివృద్ధి పనులు, పశువుల పాకలు, మిల్క్ షెడ్లు, పంటకుంటల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు, మహిళా రైతులు జలసిరి కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో నిర్మాణ దశలో ఉన్న మహిళా సంఘాల భవనాలు మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిలుస్తాయని, వాటి నిర్మాణ పురోగతిపై స్థానిక సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అవసరానికి మించి నీటిని వినియోగించకుండా, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రకృతి పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుంటే నష్టాలను నివారించవచ్చని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా జలసిరి పనులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.అన్ని శాఖల అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ జవాబుదారీతనంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామసభల ద్వారా ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలు, రైతులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం మంత్రి అనసూయ సీతక్క జలసిరి కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించారు.అంతకుముందు మల్లంపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మల్లంపల్లి మండల సర్వసభ్య సమావేశానికి మంత్రి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారుఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, ఆత్మ కమిటీ ఛైర్మన్ రవీందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి కొమురయ్య, ఎంపీడీవో సందీప్, రహీంవివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి విత్తన విక్రయాలు ప్రారంభం

**-ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు ముందుకు రావాలి: వ్యవసాయ అధికారులు**



**కొల్చారం, జూలై 28, 2026 :** ఎల్‌నినో పరిస్థితుల కారణంగా ఏర్పడిన వర్షాభావాన్ని దృష్టిలో ఉంచుకుని వరి సాగును తగ్గించి, ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విత్తనాల విక్రయ కార్యక్రమాన్ని ప్రారంభించింది.ఈ నేపథ్యంలో మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని రంగంపేట్ గ్రామంలో మంగళవారం విత్తన మేళాను నిర్వహించారు. రైతులకు మొక్కజొన్న, కందులు, సజ్జలు, కూరగాయలతో పాటు ఇతర ప్రత్యామ్నాయ పంటల నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ, తక్కువ నీటితో అధిక దిగుబడి ఇచ్చే అరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని ప్రత్యామ్నాయ పంటల సాగును విస్తరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (పేరు), వ్యవసాయ విస్తరణ అధికారులు (రాజు) శ్రావంతి, అమృత, వివిధ గ్రామాల సర్పంచులు, సొసైటీ సీఈఓ నవీన్, సొసైటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## రూ. మూడున్నర కోట్లపైనే విలువ గల ప్రభుత్వ భూమిని కాపాడిన రెవెన్యూ అధికారులు...!





**జనగామ/ బచ్చన్నపేట/ చిల్పూర్, జూలై 27**

జనగామ జిల్లా చిల్పూర్ గ్రామంలోని సర్వే నంబర్ 229లో 36 ఎకరాల పైన సీలింగ్ భూములు (ప్రభుత్వ భూములు) ఉన్నాయి. గత రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల మూడు ఎకరాల 12 గుంటల ప్రభుత్వ భూమిని భూమి కన్స్ట్రక్షన్స్ వారు 2019 నుంచి ఈ ప్రభుత్వ భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకుని ప్లాంట్ ను నిర్వహిస్తున్నారు.ఈ భూమి ప్రభుత్వ భూమి అని నిర్ధారించుకున్న తర్వాత ప్రస్తుత జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు... ఈ భూమిని ఈ నెల 20వ తేదీన ప్రభుత్వానికి స్వాధీనం చేసుకోమని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ భూమి తరిగొప్పుల, చిన్న పెండ్యాల ప్రధాన రహదారి పై ఉన్నందున మార్కెట్ విలువ రూ. మూడున్నర కోట్లపైనే ఉంది. ఈ విషయంపై చిల్పూర్ మండల ప్రజలందరూ కూడా హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని ఎవరైనా అక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# గ్రామపంచాయతీ రివిజన్ రిజిస్టర్లు మాయం

**- 1996 రిజిస్టర్ అనుసరించడంతో గొడవలు....**

**రాజాపేట జూలై 28**

రాజాపేట మండలం బేగంపేట గ్రామపంచాయతీ ఇండ్ల జాబితా రిజిస్టర్లు మాయం కావడంతో 1996 రిజిస్టర్ ప్రకారం ఇండ్ల జాబితా అమలు జరుగుతుండడంతో గ్రామంలో గొడవలు మొదలయ్యాయి. దాదాపు 30 సంవత్సరాల క్రితం రివిజన్ రిజిస్టర్ వల్ల ఇటీవల ఇండ్ల స్థలాలు ఇండ్లు కొనుగోలు చేసిన వారు అవస్థలు పడుతున్నారు. 1996 నుండి 2026 వరకు ఉండాల్సిన నాలుగు రివిజన్ రిజిస్టర్లు కనిపించడం లేదని పలువురు స్థానికులు చెబుతున్నారు. కాగా కొందరు గొడవలు చేస్తుండగా, మరికొందరు పెద్దమనుషులను ఆశ్రయిస్తున్నారు. కొందరు ఏకంగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి న్యాయం కోరుతున్నారు. ఏది ఏమైనా గ్రామంలో ఉన్న 400 ఇండ్లు ఇండ్ల స్థలాల విషయంలో జిల్లా అధికారులు స్పందించి ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోతే అశాంతి వాతావరణం మరింత ఏర్పడే ప్రమాదం ఉందని స్థానిక నాయకులు ఆందోళన చెందుతున్నారు.

# ప్రతి చినుకును ఒడిసిపట్టాలి..

**- రాజాపేటలో జలసిరిపై టెలికాన్ఫరెన్స్ లో ఎంపీడీవో...**



**రాజాపేట జూలై 28**

ప్రతి చినుకును ఒడిసి పట్టాలని, ఎల్ నినో ప్రభావం కలసికట్టుగా అధిగమించాలని ఎంపీడీవో నాగవేణి అన్నారు. బుధవారం రాజాపేట లోని మండల పరిషత్ కార్యాలయంలో జలసిరి ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈజీఎస్ సిబ్బందికి టెలికాన్ఫెరెన్స్ ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో నాగవేణి ఈఎంపిఓ ఆవుల కిషన్ లో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర మాస్టర్ ట్రైనర్లు, టెక్నికల్ వింగ్ నిపుణులు వి. బి - గ్రామ్ జి కింద జలసిరి కార్యక్రమానికి ప్రాధాన్యతనివ్వగా,సమర్థవంతమైన అమలు కోసం ఫారామ్ పాండ్, ఇంకుడు గుంతలు, పెర్కోలేషన్ ట్యాంకులు, బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలు వంటి కీలక అంశాలపై పనులకు సంబంధించిన అంశాలపై క్షేత్రస్థాయి అమలు బృందాలకు అవగాహన కల్పించారు.

# నూతన కలెక్టరేట్ చివరి దశ సుందరీకరణ పనులను వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు**





**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 28 ( పీపుల్స్ న్యూస్)**

నూతన కలెక్టరేట్ భవన సముదాయంలో కొనసాగుతున్న చివరి దశ సుందరీకరణ పనులను వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం నూతన సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా భవన సముదాయంలో చేపడుతున్న ల్యాండ్‌స్కేపింగ్, అంతర్గత రహదారులు, పచ్చదనం, విద్యుత్ దీపాల ఏర్పాటు, పార్కింగ్, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, ఉద్యానవన అభివృద్ధి తదితర పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు అన్ని శాఖల సేవలు ఒకే చోట మెరుగైన వాతావరణంలో అందించే విధంగా నూతన కలెక్టరేట్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అన్నారు. మిగిలిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసి, భవన సముదాయం పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి,ఆర్ అండ్ బి ఈ ఈ శ్యామ్ సింగ్ మునిసిపాలిటీ కమిషనర్ సంపత్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జాడి యుగేందర్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

- మంత్రి సీతక్క జాడి యుగేందర్ గారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు...
- పార్టీ కోసం జాడి యుగేందర్ గారు చేసిన సేవలు చిరస్మరణీయం...
- వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం










**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 28 (పీపుల్స్ న్యూస్)**

గోవిందరావుపేట మండలం పస్రా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాడి యుగేందర్ అనారోగ్యంతో కన్నుమూయడం తీవ్ర విషాదకరం. వారి చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా దనసరి అనసూయ సీతక్క పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడ ుతూ, జాడి యుగేందర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేసిన నిబద్ధత కలిగిన నాయకుడని కొనియాడారు. పార్టీ సిద్ధాంతాల పట్ల వారి విశ్వాసం, ప్రజల పట్ల వారి సేవాభావం ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. యుగేందర్ గారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, వారి సేవలు పార్టీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. అలాగే ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జాడి యుగేందర్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ గారితో పాటుగా జిల్లాలోని, మండలంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయ కులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# స్త్రీ నిధి రుణాల లావాదేవీలు పూర్తిగా డిజిటల్ పద్ధతిలోనే జరగాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ
- నూరు శాతం రుణ రికవరీ లక్ష్యంగా సెర్ప్, మెప్మా, స్త్రీ నిధి సిబ్బంది పనిచేయాలి
- స్త్రీ నిధి కమిటీ సమావేశాన్ని నిర్వహించిన అదనపు కలెక్టర్





**ఖమ్మం/జూలై28/(పీపుల్స్ న్యూస్ )**


మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెంది, తమ ఆదాయాన్ని పెంచుకునేలా సకాలంలో రుణాలను అందిస్తూ, నూరు శాతం రికవరీ సాధించేలా స్త్రీ నిధి, సెర్ప్, మెప్మా సిబ్బంది పూర్తి సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్త్రీ నిధి కమిటీ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో సిబ్బంది మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేకుండా పరస్పరం అందుబాటులో ఉంటూ మహిళా సంఘాలను బలోపేతం చేయాలని అన్నారు. రుణాల పంపిణీ, రికవరీ ప్రక్రియలో వెనుకబడిన సిబ్బంది పనితీరును అదనపు కలెక్టర్ సమీక్షించారు. క్షేత్రస్థాయి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. వచ్చే నెల నాటికి రికవరీ శాతం ఖచ్చితంగా 60 శాతానికి చేరాలని, రాబోయే సమావేశంలో ప్రగతిని తానే స్వయంగా సమీక్షిస్తానని అన్నారు.

**మన స్త్రీ నిధి' యాప్ ద్వారానే రికవరీ**

స్త్రీ నిధి రుణ రికవరీ ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగంగా సాగడానికి మరియు నిధులు ఎక్కడా దుర్వినియోగం కాకుండా ఉండేందుకు రికవరీ మొత్తాన్ని పూర్తిగా 'మన స్త్రీ నిధి' యాప్ ద్వారానే సేకరించాలని ఆదేశించారు. యాప్‌పై ప్రతి ఎస్. హెచ్. జి (ూం+) మహిళకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం పట్టణాలలో వార్డుల వారీగా, గ్రామాల్లో వీఓ (ూా)ల వారీగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, మహిళల మొబైల్స్‌లో యాప్ డౌన్‌లోడ్ చేయించి, రికవరీ చేసే విధానాన్ని డెమో ) పద్ధతిలో వివరంగా వివరించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో మెప్మా పీడీ, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ జి. రవీందర్ నాయక్, మెప్మా డీఎంసీ, ఏడీఎంసీ, టీఎంసీ, ఐదు టీఎల్‌ఎఫ్ మెప్మా సిబ్బంది, 20 మండలాల ఏపీఎంలు, స్త్రీ నిధి సిబ్బంది, పాల్గొన్నారు.

# 'అడుగుల్లో అభినయం' కూచిపూడిలో చరణీ ముద్ర.




**జూబ్లీహిల్స్: జూలై 28 (పీపుల్స్ న్యూస్)**
చిన్న వయసులోనే కూచిపూడి నృత్యంలో అసాధారణ ప్రతిభ కనబరుస్తూ మోతీనగర్‌కు చెందిన ఓ చిన్నారి అందరి ప్రశంసలు అందుకుంటోంది. నాలుగో తరగతి చదువుతున్నప్పటికీ తన అద్భుతమైన నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ పలువురిని సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తోంది. మోతీనగర్‌లోని అవంతి నగర్‌కు చెందిన రవికిషోర్, వనిజ దంపతుల కుమార్తె చిరంజీవి చరిణి ముద్ర ఎస్.ఆర్. నగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో నాలుగో తరగతి చదువుతోంది. చిన్ననాటి నుంచే చరిణికి నాట్యంపై ఉన్న ఆసక్తిని గుర్తించిన తల్లిదండ్రులు ఆమె ప్రతిభను ప్రోత్సహిస్తూ వ్రిందావన్ నాట్యాలయంలో కూచిపూడి నృత్య శిక్షణకు చేర్పించారు.చిన్నారి గురువైన అనన్య రెడ్డి మార్గదర్శకత్వంలో క్రమశిక్షణతో సాధన చేస్తున్న చరిణి ముద్ర ఈనెల 25వ తేదీన నగరంలోని సికింద్రాబాద్ లో " తార " అనే కార్యక్రమంలో కూచపూడి నృత్యం ప్రదర్శించి పలువురిని అబ్బుర పరచింది. భవిష్యత్తులో కూచిపూడి రంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని మంచి పేరు తీసుకురావాలని ఆమె తల్లిదండ్రులు, గురువులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను స్థానికులు అభినందిస్తూ, చరిణి ముద్ర భవిష్యత్తులో మరెన్నో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై రాణించాలని ఆకాంక్షించారు.

# కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా యువత విజయం

**:- ఏఐటీయూసీ నేత గొడిశల నరేష్**



**రామగుండం,జులై 28** కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ యువత విద్యార్థుల సాధించిన విజయమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జీడికే లెవెన్ ఇంక్లైన్ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గొడిశల నరేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గత నెల రోజులుగా దేశవ్యాప్తంగా విద్యార్థులు యువత చేపట్టిన ఉద్యమాలకు కేంద్ర ప్రభుత్వం తలొగ్గి ఈ నిర్ణయం తీసుకోవడం ప్రజాస్వామ్య విజయానికి నిదర్శనం అని అన్నారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఇది కేవలం ఒక కేంద్ర మంత్రి రాజీనామా మాత్రమే కాదు తమ హక్కుల కోసం దేశవ్యాప్తంగా యువత విద్యార్థులు ఐక్యంగా చేసిన పోరాటానికి లభించిన ఫలితం అని యువత సంకల్పం ముందు ఎంతటి ప్రభుత్వం మైనా తలవంచాల్సిందేనని మరోసారి నిరూపితమైనదని పేర్కొన్నారు.విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం వారి భవిష్యత్తుతో చెలగాటం ఆడడం ఏ ప్రభుత్వానికి తగదని అయన అన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని బాధ్యతగా వ్యవహరించాలని,భవిష్యత్తులో విద్యార్థుల హక్కులకు భంగం కలిగించే నిర్ణయాలు తీసుకుంటే ఏఐటీయూసీ యూనియన్ యువతతో కలిసి పోరాటం చేస్తుందని హెచ్చరించారు.దేశవ్యాప్తంగా ఉద్యమించిన విద్యార్థులకు, యువతకు నరేష్ అభినందనలు తెలియజేశారు.

# ఆన్‌లైన్ ప్రపంచంలో జాగరూకతతో వ్యవహరించడమే సైబర్ నేరాల నుంచి రక్షణ






**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 28 (పీపుల్స్ న్యూస్) :**
ఆన్‌లైన్ ప్రపంచంలో జాగరూకతతో వ్యవహరించడమే సైబర్ నేరాల నుంచి రక్షణ అని మలక్‌పేట్ డివిజన్ ఏసీపీ ఎల్. రాజా వెంకట్ రెడ్డి తెలిపారు. ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు, చాదర్‌ఘాట్‌లోని "శుభంకరి ఫంక్షన్ హాల్" లో మలక్‌పేట్ డివిజన్ ఏసీపీ ఎల్. రాజా వెంకట్ రెడ్డి నేతృత్వంలో, చాదర్‌ఘాట్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.బి. మురారి పోలీస్ సిబ్బందితో కలిసి ప్రజలకు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల విపరీతంగా పెరుగుతున్న డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ మరియు ట్రేడింగ్ ఫ్రాడ్స్, ఆన్‌లైన్ లోన్ యాప్ మోసాలు, ఓటీపీ (, ఫిషింగ్ స్కామ్‌లు, క్యూఆర్ కోడ్ మోసాలు, ఫేక్ కస్టమర్ కేర్ , సోషల్ మీడియా హ్యాకింగ్ వంటి సైబర్ ముప్పుల పై ప్రజలకు కూలంకషంగా వివరించారు. సైబర్ నేరగాళ్ల కొత్త తరహా మోసాల బారిన పడకుండా ఉండటానికి ప్రజలు తమ వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ ఖాతాలు, డిజిటల్ లావాదేవీలను ఎలా సురక్షితంగా ఉంచుకోవాలో అవగాహన కల్పించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ, పాస్‌వర్డ్‌లు, పిన్ నంబర్లు లేదా బ్యాంకింగ్ వివరాలను ఇతరులతో పంచుకోవద్దని స్పష్టం చేశారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింకులు మరియు క్యూఆర్ కోడ్‌ల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కి కాల్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.కార్యక్రమం ముగింపులో ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ ప్రశ్నల సెషన్ నిర్వహించారు.

# ప్రాథమిక పాఠశాలకు స్మార్ట్ టీవీ బహుకరణ



**తుర్కపల్లి ,జూలై 28**
తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు మూడవ వార్డు సభ్యులు రాగుల మహేశ్వరి మల్లేష్, జంగా విజయ్ లు స్మార్ట్ టీవీ ని బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కర్రె మాధవి కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ స్మార్ట్ టీవీ ద్వారా విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నాణ్యమైన విద్యను అందించే అవకాశం కలుగుతుందని అన్నారు. విద్యాభివృద్ధికి అందించిన ఈ సహాయం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు సేవా భావం అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు .ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు

# కదులుతున్న రైలులో ముగ్గురు మైనర్ బాలికల ఆచూకీ

**- సాంకేతిక ఆధారాలతో చాకచక్యంగా గుర్తించిన మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు**



**హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో, జూలై 28 (పీపుల్స్ న్యూస్)**
ఇళ్ల నుంచి కనిపించకుండా పోయిన ముగ్గురు మైనర్ బాలికల ఆచూకీని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చాకచక్యంగా పసిగట్టి, వారిని సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. వివరాల ప్రకారం.......... ఇంటి నుంచి ముగ్గురు మైనర్ బాలికలు వెళ్ళిపోయారని వారిలో ఒక బాలిక తల్లి ఈ నెల 25న మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు తక్షణమే కేసు నమోదు చేసి విస్తృత దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో భాగంగా, ఇంట్లో చిన్నచిన్న విషయాలకు తల్లిదండ్రులు తరచూ మందలించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆ ముగ్గురు మైనర్ బాలికలు ఇళ్లను వదిలి ఢిల్లీ వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ పర్యవేక్షణలో ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి బాలికల ఆచూకీ కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. రైల్వే పోలీసులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ కాటేదాన్, బుద్వేల్, సికింద్రాబాద్ ప్రాంతాల్లోని సీసీటీవీ దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి వారి ప్రయాణ మార్గాన్ని స్పష్టంగా గుర్తించారు. ఈ నెల 24వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల సమయంలో కాటేదాన్ నుంచి వారు ఒక ఆటోలో వెళ్లినట్లు గమనించారు. బాలికల్లో ఒకరు రహస్యంగా తనతో పాటు తీసుకెళ్లిన మొబైల్ ఫోన్‌తో ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను ఉపయోగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ఆధారంగా దానికి అనుసంధానమై ఉన్న మొబైల్ నంబర్‌ను సేకరించి, సాంకేతిక విశ్లేషణ ద్వారా ఆ మొబైల్ లొకేషన్‌ను సమర్థవంతంగా ట్రాక్ చేశారు. సాంకేతిక ఆధారాల సహాయంతో బాలికలు 'దక్షిణ్ ఎక్స్‌ప్రెస్' రైలులో ప్రయాణిస్తున్నట్లు పోలీసులు నిర్ధారించుకున్నారు. అంతేకాకుండా వారు ప్రయాణిస్తున్న బోగీ, సీటు నంబర్లను కూడా కచ్చితంగా గుర్తించారు. ఈ ముందస్తు సమాచారాన్ని వెంటనే రైల్వే పోలీసులకు అందించడంతో, మధ్యప్రదేశ్‌లోని బీనా రైల్వే స్టేషన్ వద్ద రైలును తనిఖీ చేసి, ముగ్గురు బాలికలను సురక్షితంగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు రెస్క్యూ చేసిన బాలికలను అనంతరం హైదరాబాద్‌కు సురక్షితంగా తీసుకొచ్చి, అవసరమైన చట్టపరమైన ప్రక్రియలు మరియు నిపుణులతో కౌన్సెలింగ్ పూర్తి చేసిన తర్వాత వారిని తల్లిదండ్రులకు అప్పగించారు.

# రైతులకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి




**తుర్కపల్లి మేజర్ న్యూస్;** రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని,పిఎసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ రైతులకు సూచించారు.మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మండల వ్యవసాయ అధికారిని ఉమా లు మాట్లాడుతూ,....ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వర్షాభావం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని మెట్ట పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.రైతులు అధిక నీటి అవసరమున్న పంటలకు బదులు స్థానిక పరిస్థితులకు అనుకూలమైన వర్షాధార పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించవచ్చని అన్నారు . మండలంలో సాధారణ వర్షపాతం కంటే చాలా తక్కువ వర్షపాతం ఉన్నందున రైతులు వరి సాగు తగ్గిస్తే వచ్చే వేసవి కాలానికి నీటి ఎద్దడిని ఎదుర్కోగలమని అన్నారు. వర్షాభావ పరిస్థితుల వలన రైతులు సల్ఫర్ కాలికంగా ఉండే కందులు మినుములు కూరగాయలు వేయాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో విత్తనాలు పొందడంతో పాటు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ పంటల సాగు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పని గట్ల సుదర్శన్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, సర్పంచులు సోమోల వెంకటేశం, కర్రె మాధవి కరుణాకర్ గౌడ్, కవితా శ్రీనివాస్, సుధాకర్, సంతోష్ రెడ్డి, భూక్య రాజారాం నాయక్ ,పిఎసిఎస్ డైరెక్టర్ జాగిల్లపురం సత్తయ్య ,వ్యవసాయ విస్తరణ అధికారులు పృథ్వి, ఉమారాణి, జెస్సీ, కావ్య, ఉద్యాన విస్తరణ అధికారి యాదగిరి, పిఎసిఎస్ సీఈఓ నారా రమేష్, రైతులు పాల్గొన్నారు

# శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర నిర్వహణ

**-- ట్రాఫిక్ ఏర్పాట్ల పరిశీలన**






**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 28 (పీపుల్స్ న్యూస్) :**
శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరను పురస్కరించుకుని, హైదరాబాద్ ట్రాఫిక్-× డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అవినాష్ కుమార్ మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. మహంకాళి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సికింద్రాబాద్ బాటా ఎక్స్ రోడ్డు సహా ఊరేగింపు సాగే ప్రధాన రహదారులలో ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లను ఆయన క్షుణ్ణంగా సమీక్షించారు.ఈ తనిఖీ సందర్భంగా మల్కాజిగిరి జోన్ డీసీపీ సిహెచ్. శ్రీధర్, మల్కాజిగిరి ట్రాఫిక్ డీసీపీ కె. రాహుల్ రెడ్డి, తో అవినాష్ కుమార్, క్షేత్రస్థాయిలో చర్చలు జరిపారు. పండుగ రోజుల్లో చేపట్టాల్సిన ట్రాఫిక్ మళ్లింపులు ప్రత్యామ్నాయ మార్గాలు, వాహనాల పార్కింగ్ ప్రదేశాల కేటాయింపు , అంతర్-జోనల్ సమన్వయంపై ఈ సమావేశంలో వివరంగా చర్చించారు

# జనగామ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన...!

**- ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిడుగు మహేష్...!!**

**బచ్చన్నపేట జూలై 28** జనగామ జిల్లా బచ్చన్నపేట ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు తాడెం నరేందర్, జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ పిడుగు మహేష్ ఆధ్వర్యంలో... జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన పిడుగు మహేష్ ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల ప్రధాన జిలకర కుమా రస్వామి, మన్నాన్పల్లి ఉపసర్పంచ్ శ్రీకాంత్, పాల్గొన్నారు.

బుధవారం,
జూలై 29, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక




## ఆషాడ బోనాల జాతర సంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొన్న

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



(కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ ఎస్ఎం, న్యూస్ మేనేజింగ్ డైరెక్టర్ మామిండ్ల సందీప్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి లోని ఏఎంఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన ఆషాడ మాస బోనాల జాతర సాంస్కృతిక ఉత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న... బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి..ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, సుదర్శన్, జగన్, నర్సింగ్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వారంతపు అంగడి నీ మార్చొద్దుంటూ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించిన వర్తక సంఘం, గ్రామస్థులు



(జిన్నారం
జిన్నారం మున్సిపల్ కేంద్రంలో వారాంతపు అంగడి (బుధవారం సంత)ను మార్చొద్దంటూ వర్తక సంఘం సభ్యులు,మున్సిపల్ చైర్మన్ జనార్దన్ ముదిరాజు కి, కమిషనర్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది.. వర్తక సంఘం సభ్యులు మాట్లాడుతూ వారానికి ఒకసారి జరిగే అంగడి మార్చడం వలన మా వ్యాపారాలు దెబ్బతింటాయని అందరికీ సొంత భవనాలలో షాపులో లేనందున మేము అద్దెకు తీసుకున్న వారికి కిరాయిలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉన్నందున ఇప్పటికే జిన్నారం మండలం నుండి గుమ్మడిదల మండలం విడిపోయి గ్రామాలలో అంగళ్ళు పెరిగిపోయి జిన్నారంలో వ్యాపారాలు బాగా నడవడం లేదని అంగడిని మార్చడం వల్ల మా వ్యాపారాలు పూర్తిగా నష్టపోతామని వ్యాపారస్తులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కమిషనర్ నరేందర్ రెడ్డి స్పందిస్తూ కొద్ది మార్పులతో అంగడిని కొనసాగిస్తామని మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ ముదిరాజ్, కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు మరియు గ్రామస్తులు వెంకటేష్ గౌడ్ నిరంజన్ రెడ్డి ,మార్వాడి సురేందర్, నవీన్ రెడ్డి ,ఫణి భూషణ్ గుప్త,బాలగౌడ్ ,రాజ్ కుమార్, రాజు గౌడ్ ,మొబైల్ చిన్న, హరి సతీష్, శ్రవణ్ గ్రామస్తులు శ్రీనివాస్ గౌడ్ ,శ్రీధర్ గౌడ్ ,బ్రహ్మేందర్ గౌడ్ ,నిఖిల్ పాల్గొన్నారు.

## 296 డివిజన్ పరిధిలో చర్చ్ గాగిల్లాపూర్ గ్రామంలో ప్రజా సమస్యలపై పర్యటన.



(కుత్బుల్లాపూర్
దుండిగల్ మున్సిపల్ 296 డివిజన్ పరిధిలోని చర్చ్ గాగిల్లాపూర్ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ పర్యటించారు..ఈ సందర్భంగా గ్రామంలో ప్రధానంగా నెలకొన్న తాగునీటి సమస్యతో పాటు ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను కూడా పరిశీలించి, స్థానిక ప్రజల నుంచి వివరాలు తెలుసుకున్నారు..ప్రజలకు తగినంత తాగునీరు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే గ్రామంలో నెలకొన్న ఇతర సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించి, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో ఎరువ శ్రీకర్ రెడ్డి, తుమ్మ సతీష్ రెడ్డి, జయ సారధి, వాటర్మ్యాన్ సుధాకర్ , ఎలక్ట్రీషియన్ నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# టోలిచౌకి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ట్రాఫిక్-II డీసీపీ












**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 28 (పీపుల్స్ న్యూస్):** వార్షిక తనిఖీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం టోలిచౌకి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను హైదరాబాద్ సిటీ ట్రాఫిక్-×× డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కాజల్ సింగ్ సందర్శించారు.ఈ తనిఖీ సందర్భంగా ఆమె స్టేషన్ రికార్డులను, వాహనాల నిర్వహణను , స్టేషన్ రోజువారీ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి రోల్ కాల్ నిర్వహించి, విధినిర్వహణపై తగిన సూచనలు , ఆదేశాలు జారీ చేశారు. సిబ్బంది సంక్షేమ వివరాలను అడిగి తెలుసుకుంటూ, వారి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. దీనితో పాటు, టోలిచౌకి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పాయింట్ డ్యూటీలో ఉన్న సిబ్బంది పనితీరును , క్షేత్రస్థాయిలో ప్రజల భద్రతకు చేపడుతున్న చర్యలను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు.ఈ కార్య క్రమంలో గోల్కొండ జోన్ ట్రాఫిక్ ఏసీపీ డి. ధనలక్ష్మి తో పాటు ఇతర సీనియర్ ట్రాఫిక్ , స్థానిక స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్.ఐ. ఆర్ నమోదులో యువకులు చురుకుగా పాల్గొనాలి.

**- చందానగర్ ప్రజ్ఞా డిగ్రీ అండ్ పీ.జీ కాలేజ్ లో ఎస్.ఐ. ఆర్ అవగాహన సదస్సు**










**శేరిలింగంపల్లి, జూలై 28 (పీపుల్స్ న్యూస్) :**
చదువుకునే విద్యార్థులు ఓటు ఉన్న వారు ఎస్.ఐ. ఆర్ కార్యక్రమంలో ఓటు నమోదు చేసుకోవాలని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి అన్నారు. చందానగర్ డివిజన్ ప్రజ్ఞా డిగ్రీ అండ్ పి.జీ కాలేజ్ లో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఎస్.ఐ. ఆర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లి తండ్రులు , వారి బంధువులకు ఎస్.ఐ. ఆర్ నమోదులో సహకరించాలన్నారు. మీ ఓటు... మీ హక్కు.. మీ బాధ్యత అని ప్రతి ఒక్కరు గ్రహించాలని,భారత ఎన్నికల సంగం చేపట్టిన ఎస్.ఐ. ఆర్ కార్యక్రమంలో అర్హులైన ఓటరు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా ధ్రువికరించుకోవలని, ఇతరులకు కూడా సహకరించాలని,ఓటు హక్కు కలిగి ఉంటేనే ప్రజాసౌమ్యం పరిరక్షణలో, సమాజంలో గౌరవ మర్యాదలు ఉంటాయి అని,అందుకే ప్రతి ఒక్కరు ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంన్నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి రాజు, చందర్ రావు,సలీం,శభన బేగం, శ్రీనివాస్(బాబులు),నగేష్ రెడ్డి,వంశీ రెడ్డి,జె.వీ.రావు అనంత రెడ్డి,అంజి యాదవ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో గాయపడిన కానిస్టేబుళ్లకు పరామర్శించిన సీపీ సజ్జనర్








**హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో జూలై 28 (పీపుల్స్ న్యూస్)**
విధి నిర్వహణలో భాగంగా డ్రగ్స్ తనిఖీల సమయంలో గాయపడిన హెచ్-న్యూ కానిస్టేబుళ్లు ఎన్.మహేందర్ యాదవ్, ఎమ్.వంశీధర్‌లను మంగళవారం హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ పరామర్శించారు. లంగర్‌హౌజ్, ప్రశాంత్‌నగర్‌లోని ఆ కానిస్టేబుళ్ల ఇళ్లకు స్వయంగా వెళ్లి.. వారి ఆరోగ్య పరిస్థితిని, క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో వారు చూపిన తెగువను ప్రశంసించారు. వారికి మనోధైర్యం కల్పిస్తూ.. ఎవరూ అధైర్యపడొద్దని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ పరామర్శలో టాస్క్ ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ కూడా సీపీ వెంట ఉన్నారు. ఈ నెల 26న ఆబిడ్స్ తిలక్‌రోడ్డు ప్రాంతంలో డ్రగ్స్ సమాచారంతో 'హెచ్-న్యూ' బృందం తనిఖీలకు వెళ్లింది. ఆ సమయంలో అక్కడ ఉన్న నీలిరంగు బలేనో కారు (టీజీ 12 8766) డ్రైవర్.. పోలీసుల నుంచి తప్పించుకునే క్రమంలో వాహనాన్ని అత్యంత వేగంగా రివర్స్ చేస్తూ వారిపైకి దూసుకొచ్చాడు. ఈ ప్రమాదంలో కారు చక్రం కానిస్టేబుల్ మహేందర్ యాదవ్ కాలిపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో మరో కానిస్టేబుల్ వంశీధర్‌కు కూడా గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఇద్దరు కానిస్టేబుళ్లు సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొంది, ఇటీవల డిశ్చార్జ్ అయి ఇంటికి చేరుకున్నారు. మరోవైపు విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై ప్రాణాంతక దాడికి పాల్పడి పరారైన కారు డ్రైవర్‌పై ఆబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# తోటి సిబ్బంది మానవత్వం.. జవాన్ కుటుంబానికి రూ. 5.20 లక్షల చేయూత


**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో జూలై 28 (పీపుల్స్ న్యూస్)** రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగం జవాన్ అరే కిరణ్ కుటుంబానికి సహోద్యోగులు అండగా నిలిచారు. విభాగానికి చెందిన అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి రూ.5.20 లక్షల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. హైదరాబాద్‌లోని ఐఎస్‌డబ్ల్యూతో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఓఎస్‌డీ వి.బి. కమలాసన్ రెడ్డి చేతుల మీదుగా ఈ మొత్తాన్ని కిరణ్ కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కిరణ్ అకాల మరణం పోలీసు శాఖకు తీరని లోటని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందాల్సిన అన్ని సర్వీస్ ప్రయోజనాలు, ప్రమాద బీమా నిధులు త్వరగా అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు అర్హులైన కుటుంబ సభ్యునికి కారుణ్య నియామకం కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. విరాళాల సేకరణను సమర్థంగా నిర్వహించిన ఆర్ఐ అడ్మిన్ శ్రీదర్ రెడ్డి, దినేష్ రెడ్డి, కె. శ్రవణ్ కుమార్, కె. సుమన్, ఎస్. సాగర్‌తో పాటు సహకరించిన సిబ్బందిని ఓఎస్‌డీ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎస్పీ అడ్మిన్ జి. చక్రవర్తి, డిప్లాయ్‌మెంట్ ఎస్పీ సయ్యద్ బాషా, ఎస్పీ శ్రీనివాస్, ఎస్పీ రాంచందర్ రావు, అదనపు ఎస్పీలు, డీఎస్పీలు పాల్గొని కిరణ్ బ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు.


# ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**ఎన్‌టీఆర్ జిల్లా/విజయవాడతేదీ: జులై 28, 2026**
ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం), ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత కల్పించడం జరిగిందని.. అయినప్పటికీ నిరంతర పర్యవేక్షణతో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సాధారణ నెలవారీ తనిఖీల్లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ల గోదామును పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరుతో పాటు అగ్నిమాపక విద్యుత్ పరికరాలను పరిశీలించి అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను సమర్పించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులు, సిబ్బందిని సూచించారు. ఈవీఎం, వీవీప్యాట్ల గోదాము తనిఖీలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహంతో పాటు ఏదుపాటి రామయ్య (తెదేపా), పి. సురేష్ బాబు (బీజేపీ), వై.ఆంజనేయ రెడ్డి (వైఎస్ఆర్‌సీపీ), మురళీకృష్ణ (ఐఎన్‌సీ), జడగం శ్రీనివాసరావు (జనసేన పార్టీ), పవన్ కార్తీక్ (బీఎస్పీ) పాల్గొన్నారు.

# వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ.. మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపు




**మల్కాజిగిరి కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో, జూలై 28 (పీపుల్స్ న్యూస్)**
మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వనస్థలిపురం డివిజనల్ కార్యాలయంలో నిర్వహించిన వార్షిక తనిఖీ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, పరిపాలనా విధానాలు, రికార్డుల నిర్వహణతో పాటు పోలీస్ సిబ్బంది పనితీరును కమిషనర్ సమీక్షించినట్లు అధికారులు తెలిపారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేకంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని ఆమె అన్నారు."పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షిస్తే పచ్చదనం పెరిగి పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చు" అని పిలుపునిచ్చారు. మొక్కలను విస్తృతంగా పెంచడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడడంతో పాటు అనేక ప్రాణికోటికి మేలు జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకుంటే కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ప్రకృతిని పరిరక్షించవచ్చని అన్నారు. నేడు నాటిన ప్రతి మొక్క భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం, మెరుగైన జీవనాన్ని అందించే అమూల్యమైన సంపదగా నిలుస్తుందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని ఆమె పిలుపునిచ్చారు. మనిషికి, మొక్కలకు విడదీయరాని అనుబంధం ఉందని ఆమె అన్నారు. మనం మొక్కలను పెంచి సంరక్షిస్తే, అవే మనకు ప్రాణవాయువును అందించి, వాతావరణాన్ని సమతుల్యం చేస్తూ మన ఆరోగ్యాన్ని, జీవనాన్ని రక్షిస్తాయని వివరించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని కూడా కొంత మేర తగ్గించవచ్చని పేర్కొంటూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బీ నగర్ డీసీపీ డా. అనురాధ, ఏసీపీ కాశిరెడ్డి తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ఏకీకృత వేదికగా ఈసీఐనెట్

**- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై పూర్తిస్థాయి అవగాహన అవసరం**
**- ఓటర్ల జాబితా రూపకల్పనకు పటిష్ట సన్నద్ధత ఉండాలి**
**- ఈసీఐ అండర్ సెక్రటరీ రాజేష్ కుమార్ సింగ్**





**ఎన్‌టీఆర్ జిల్లా/విజయవాడ తేదీ: జులై 28, 2026**
ఈసీఐనెట్.. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) రూపొందించిన ఏకీకృత డిజిటల్ వేదిక అని.. గతంలో వేర్వేరుగా ఉన్న ఎన్నికల యాప్‌లు, పోర్టళ్ల సేవలను ఒకే ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఈసీఐ అండర్ సెక్రటరీ రాజేష్ కుమార్ సింగ్ అన్నారు. ఇందులోని సేవలపై ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, ఇతర ఎన్నికల సంబంధిత అధికారులకు అవగాహన కీలకమని పేర్కొన్నారు. కృష్ణా-గుంటూరు ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికకు సంబంధించి నవంబర్ 1 అర్హత తేదీగా ఓటర్ల జాబితా రూపొందించాల్సి ఉన్నందున సన్నద్ధతలో భాగంగా ఈసీఐ అండర్ సెక్రటరీ రాజేష్ కుమార్‌సింగ్ నేతృత్వంలో అధికారులు రోహిత్ కుమార్, స్వతంత్ర కుమార్ మీనా బృందం నియోజకవర్గంలో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డిహాల్‌లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలతో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొంది. ఎన్నికలకు సంబంధించి సాంకేతిక వినియోగాన్ని యూజర్ ఫ్రెండ్లీగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించిన ఈసీఐనెట్ ఏకీకృత పోర్టల్‌లో వివిధ అంశాలను ఈసీఐ ఐటీ విభాగం కన్సల్టెంట్ ఎస్‌వీ మల్లికార్జున్ పీపీటీ ద్వారా వివరించారు. ఓటర్ల జాబితా రూపకల్పనకు సంబంధించి నోటిఫికేషన్ నుంచి తుది జాబితా ప్రచురణ వరకు ఉండే వివిధ అంశాలను వివరించారు. అనంతరం ఈసీఐ బృందం జిల్లా అధికారుల నుంచి పోర్టల్‌లో చేయాల్సిన మార్పులు చేర్పులపై సూచనలను స్వీకరించింది. ఏ ఎన్నికలకు అయినా కచ్చితమైన ఓటర్ల జాబితా కీలకమని.. ఈ నేపథ్యంలో అధికారులు ప్రతి అంశంపైనా ముందే పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలని.. ఎన్నికల నియమ నిబంధనలు, ఈసీఐ మార్గదర్శకాలపై స్పష్టత ముఖ్యమని ఈసీఐ అండర్ సెక్రటరీ రాజేష్ కుమార్ సింగ్ పేర్కొన్నారు.
సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ, నందిగామ, తిరువూరు ఆర్‌డీవోలు వెన్నెల శ్రీను, జి.అనిల్‌కుమార్, ఎ.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర లాతూర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతినిధుల విజ్ఞాన యాత్ర

**- డా. బీఆర్ అంబేద్కర్ స్మృతి వనం, కళావేదికను సందర్శించిన మేయర్, కార్పొరేటర్లు**
**- ప్రాజెక్టు నిర్మాణ విశిష్టతను వివరించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**విజయవాడ, జులై 28, 2026**
మహారాష్ట్ర రాష్ట్రంలోని లాతూర్ సిటీ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన గౌరవ మేయర్ బాలచంద్ర కంబుల్, కార్పొరేటర్లు, అధికారుల బృందం మంగళవారం విజయవాడలోని డా. బీఆర్ అంబేద్కర్ స్మృతి వనం, అంబేద్కర్ కళావేదికను విజ్ఞాన యాత్రలో భాగంగా సందర్శించింది. ఈ సందర్భంగా బందర్ రోడ్--ఎంజీ రోడ్ కూడలిలోని డా. బీఆర్ అంబేద్కర్ స్మృతి వనంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 210 అడుగుల విగ్రహాన్ని సందర్శించిన ప్రతినిధి బృందం, అక్కడి అత్యాధునిక సౌకర్యాలను పరిశీలించింది. ఎక్స్‌పీరియన్స్ థియేటర్, సుందరమైన గ్రీనరీ, బ్యూటిఫికేషన్, ఫౌంటెన్లు, డాక్టర్ అంబేద్కర్ జీవిత విశేషాలను ప్రతిబింబించే మ్యూరల్ ఆర్ట్స్, సెమినార్ హాల్, డిజిటల్ ప్రదర్శనలు, ఆయన జీవిత చరిత్రను వివరిస్తున్న ప్రత్యేక ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించారు. విగ్రహ నిర్మాణంలో వినియోగించిన సాంకేతికతకు సంబంధించిన వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంబేద్కర్ కళావేదికను సందర్శించిన బృందం గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన ఆధునిక సదుపాయాలు, కళా ప్రదర్శనలు, నిర్మాణ వైశిష్ట్యాన్ని పరిశీలించింది. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అంబేద్కర్ స్మృతి వనం, కళావేదిక నిర్మాణ విశిష్టత, సాంకేతిక అంశాలు, ప్రజలకు అందిస్తున్న సాంస్కృతిక, విద్యా ప్రయోజనాలపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ, విజయవాడ నగరం ఆధునిక అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. దేశంలోని అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అంబేద్కర్ స్మృతి వనాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. అలాగే ఇటీవల నిర్మించిన అంబేద్కర్ కళావేదికలో ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, చరిత్ర, కళాత్మక వైభవాన్ని ప్రతిబింబించే విశిష్ట ప్రదర్శనలు ఏర్పాటు చేశామని వివరించారు. కలెక్టర్ ప్రజెంటేషన్ అనంతరం లాతూర్ సిటీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బాలచంద్ర కంబుల్ మాట్లాడుతూ, తమకు విజయ వాడలో లభించిన ఆతిథ్యం అమూల్యమైనదని పేర్కొన్నారు. అంబేద్కర్ స్మృతి వనం, అంబేద్కర్ కళావేదిక అత్యంత సాంకేతిక ప్రమాణాలతో అభివృద్ధి చేయడం ప్రశంసనీయమని కొనియాడారు. భవిష్యత్తులో లాతూర్‌లో అంబేద్కర్ విగ్రహ నిర్మాణం చేపట్టే సమయంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశను ప్రత్యేకంగా ఆహ్వానించి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ.. లాతూర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, కార్పొరేటర్ల బృందానికి అంబేద్కర్ విగ్రహ ప్రతిరూపాన్ని జ్ఞాపికగా అందజేశారు. మరో జ్ఞాపికను లాతూర్ మున్సిపల్ కమిషనర్‌కు అందజేయాలని బృందానికి అందించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ ఎ.రవీంద్రరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఎస్టేట్ ఆఫీసర్ ఎస్.శ్రీధర్, ఇన్‌చార్జి జిల్లా అగ్నిమాపక అధికారి నరేష్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కె బాబ్జి, డి జడ్ యం జి.జ్యోతి, డి జడ్ యం ఎలక్ట్రికల్ యం. దొరబాబు, మేనేజర్ టెక్నికల్ ఇస్మాయిల్ బేజ్, డిప్యూటీ జోనల్ మేనేజర్ రహీం, కల్చరల్ డిపార్ట్మెంట్ మేనేజర్ యం సుమన్, కేపీసీ డైరెక్టర్ వాసు, శిల్పి ప్రసాద్, లాతూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ విజయ్‌కుమార్, స్టాండింగ్ కమిటీ ఛైర్మన్, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.


Happy Birthday
Sandela Raju

# జడేజా, సారాంశ్‌కు జట్టులో చోటు

## శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు భారత జట్టు ప్రకటన



శ్రీలంకతో జరిగే రెండు టెస్టుల సిరీస్‌కు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. రవీంద్ర జడేజా జట్టులోకి తిరిగి రాగా, యువ ఆల్‌రౌండర్ సారాంశ్ జైన్‌కు తొలిసారి జాతీయ జట్టులో చోటు దక్కింది. ఈ సిరీస్‌కి శుబ్‌మన్ గిల్ కెప్టెన్ కాగా, కె.ఎల్. రాహుల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్లు సెలక్టర్లు ప్రకటించారు. గాయాలతో బాధపడుతున్న స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా, టాప్-ఆర్డర్ బ్యాటర్ బి. సాయి సుదర్శన్ జట్టులో ఎంపికైనప్పటికీ బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్స్ వస్తేనే వీరు బరిలోకి దిగనున్నారు. స్టార్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ప్రస్తుతం తొడ కండరాల గాయంతో బాధపడుతున్నారు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఆయన రీహాబిలిటేషన్ లో ఉన్నారు. శ్రీలంకతో జరిగే తొలి టెస్టు సమయానికి ఆయన పూర్తిగా కోలుకునే అవకాశాలు కనిపంచడం లేదు. ఈ నేపథ్యంలో తుది జట్టులో ముందే ఊహించినట్లుగానే సెలెక్టర్లు సారాంశ్ జైన్ వైపు మొగ్గు చూపారు. శ్రీలంక పర్యటనలో భాగంగా భారత జట్టు రెండు టెస్టులు ఆడనుంది. టెస్టు సిరీస్ ప్రారంభానికి ముందు, శ్రీలంక పరిస్థితులకు అలవాటుపడేందుకు ఆగస్టు 7 నుంచి భారత్ నాలుగు రోజుల వార్మప్ మ్యాచ్ ఆడుతుంది. ఆగస్టు 15 నుంచి 19 వరకు గాలే వేదికగా జరగనుంది. ఆగస్టు 23 నుండి 27 వరకు రెండో టెస్టు కొలంబో వేదికగా జరగనుంది. మధ్యప్రదేశ్ జట్టు రంజీ ట్రోఫీ విజేతగా నిలవడంలో సారాంశ్ జైన్ అత్యంత కీలక పాత్ర పోషించాడు. కోచ్ చంద్రకాంత్ పండిత్ మార్గదర్శకత్వంలో రూపుదిద్దుకున్న పొడవైన ఆఫ్‌స్పిన్నర్, పక్కా ప్రణాళికలతో ప్రత్యర్థి బ్యాటర్లను మెయిడిన్ ఓవర్లు, కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్‌తో కట్టడి చేయడంలో దిట్ట. ఇటీవల ఇండియా 'ఎ' శ్రీలంక పర్యటనలో సారాంశ్ బౌలింగ్?లో ప్రతిభ కనబర్చాడు. శ్రీలంక 'ఎ' జట్టుతో జరిగిన రెండు మ్యాచ్‌లలో 6 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి బ్యాటింగ్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు. బౌలింగ్‌లోనే కాకుండా, కింది వరుస బ్యాటింగ్‌లో అత్యంత కీలకమైన సమయంలో ఒత్తిడిని జయించి 70 పరుగులు (నాటౌట్) చేసి సత్తాచాటాడు. సారాంశ్ దేశవాళీ క్రికెట్‌లోనూ అద్భుతమైన రికార్డును కలిగి ఉన్నాడు. 54 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 188 వికెట్లు పడగొట్టడంతో పాటు 2,223 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, 14 హాఫ్? సెంచరీలు ఉన్నాయి. దులీప్ ట్రోఫీలో రెండు మ్యాచ్‌ల్లోనే 16 వికెట్లు తీసి, 136 పరుగులు చేసి సెంట్రల్ జోన్ టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అలాగే 2025-26 రంజీ ట్రోఫీ సీజన్‌లో 518 పరుగులు, 30 వికెట్లు సాధించి మరోసారి తన సత్తా చాటాడు. ఈ ప్రదర్శనలే అతడికి భారత టెస్టు జట్టులో చోటు కల్పించాయి. గతేడాది స్వదేశంలో దక్షిణాఫ్రికా చేతిలో 0-2తో సిరీస్ కోల్పోవడం, గుహవాటి టెస్టులో 408 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలవడం భారత జట్టుకు ఎదురుదెబ్బగా నిలిచింది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పట్టికలో ఐదో స్థానంలో ఉన్న భారత్ ఈ సైకిల్‌లో ఇప్పటివరకు ఆడిన తొమ్మిది టెస్టుల్లో నాలుగింటిలో మాత్రమే విజయం సాధించింది. దీంతో శ్రీలంక సిరీస్ భారత జట్టుకు కీలకంగా మారింది. టీమ్‌ఇండియా జట్టు ఇదే శుబ్‌మన్ గిల్ (కెప్టెన్), కె.ఎల్. రాహుల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), బి. సాయి సుదర్శన్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మానవ్ సుతార్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, దేవ్‌దత్ పడిక్కల్, సారాంశ్ జైన్.

# భారత అథ్లెట్లు అద్భుత ప్రదర్శన

- భారత్‌కు దక్కిన తొలి స్వర్ణ పతకం
- ఒకే రోజు ఆరు పతకాలు కైవశం



గ్లాస్గో కామన్వెల్త్ క్రీడల్లో భారత అథ్లెట్లు అద్భుత ప్రదర్శనతో పతకాల వేట కొనసాగిస్తున్నారు. ట్రాక్ అండ్ ఫీల్డ్, వెయిట్‌లిఫ్టింగ్, బాక్సింగ్ విభాగాల్లో భారత క్రీడాకారులు సత్తా చాటుతూ దేశానికి వరుస విజయాలు అందిస్తున్నారు. పారా అథ్లెటిక్స్‌లో షర్మిలా ధన్‌ఖడ్ చారిత్రక స్వర్ణ పతకం సాధించగా, హైజంప్‌లో సర్వేష్ కుషారే రజతంతో చరిత్ర సృష్టించాడు. వెయిట్‌లిఫ్టింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అజయ్ బాబు ఒక్క కిలో తేడాతో స్వర్ణం చేజార్చుకుని రజతంతో సరిపెట్టుకున్నాడు. పారా అథ్లెటిక్స్ మహిళల షాట్‌పుట్ ఎఫ్-57 విభాగంలో 40 ఏళ్ల షర్మిలా ధన్‌ఖడ్ అసాధారణ ప్రదర్శన కనబర్చింది. ఆమె 9.81 మీటర్ల దూరం షాట్‌పుట్ విసిరి ఈ సీజన్‌లో తన అత్యుత్తమ ప్రదర్శన నమోదు చేసింది. దీంతో కామన్వెల్త్ పారా అథ్లెటిక్స్ చరిత్రలో భారత్‌కు తొలి స్వర్ణ పతకాన్ని అందించిన అథ్లెట్‌గా నిలిచింది. షర్మిల విజయం భారత బృందంలో ఆనందాన్ని నింపింది. అదే విభాగంలో పోటీ పడిన మరో భారత అథ్లెట్ శిల్పా శైలకు నాటకీయ పరిణామాల మధ్య కాంస్య పతకం దక్కింది. శిల్పా 7.26 మీటర్ల దూరం విసిరి తన వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన నమోదు చేసినప్పటికీ తొలుత నాలుగో స్థానంలో నిలిచింది. అయితే మూడో స్థానంలో నిలిచిన నైజీరియా అథ్లెట్ యుచారియా ఇయాజీ త్రోపై భారత బృందం అభ్యంతరం వ్యక్తం చేసింది. అధికారులు వీడియో పరిశీలించిన తర్వాత ఆ త్రోను ఫౌల్‌గా ప్రకటించారు. దీంతో నాలుగో స్థానంలో ఉన్న శిల్పాకు కాంస్య పతకం వరించింది. పురుషుల హైజంప్‌లో భారత అథ్లెట్ సర్వేష్ కుషారే మరో అరుదైన ఘనత సాధించాడు. 2.25 మీటర్ల ఎత్తు దూకి రజత పతకం గెలుచుకున్న సర్వేష్, కామన్వెల్త్ క్రీడల్లో హైజంప్ విభాగంలో రజతం సాధించిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించాడు. జమైకాకు చెందిన రొమైన్ బెక్‌ఫోర్డ్ కూడా 2.25 మీటర్లు దూకినా, కౌంట్‌బ్యాక్ నిబంధన ప్రకారం స్వర్ణ పతకం అతడిని వరించింది. అయినప్పటికీ సర్వేశ్? ప్రదర్శన భారత అథ్లెటిక్స్‌కు మరో గర్వకారణంగా నిలిచింది. వెయిట్‌లిఫ్టింగ్‌లో తెలుగు కుర్రాడు వల్లూరి అజయ్ బాబు అద్భుత పోరాటంతో రజత పతకం గెలుచుకున్నాడు. పురుషుల 79 కిలోల విభాగంలో పోటీ పడిన 21 ఏళ్ల అజయ్ స్నాచ్‌లో 149 కిలోలు, క్లీన్ అండ్ జెర్క్‌లో 181 కిలోలు ఎత్తి మొత్తం 330 కిలోలతో రెండో స్థానంలో నిలిచాడు. మలేషియాకు చెందిన ఎర్రీ హిదాయత్ మొత్తం 331 కిలోలు ఎత్తి స్వర్ణ పతకం సాధించగా, అజయ్ ఒక్క కిలో తేడాతో పసిడి అవకాశాన్ని కోల్పోయాడు. అయినప్పటికీ అతడి ప్రదర్శనపై క్రీడా అభిమానులు ప్రశంసలు కురి పిస్తున్నారు. మహిళల వెయిట్‌లిఫ్టింగ్‌లో కూడా భారత అథ్లెట్లు సత్తా చాటారు. 53 కిలోల విభాగంలో జ్ఞానేశ్వరి యాదవ్ రజత పతకం సాధించింది. స్నాచ్‌లో 88 కిలోలు, క్లీన్ అండ్ జెర్క్‌లో 111 కిలోలు ఎత్తిన ఆమె మొత్తం 199 కిలోలతో రెండో స్థానంలో నిలిచింది. నైజీరియాకు చెందిన ఒనోమే ఒమోలోలా స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. మహిళల 58 కిలోల వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో వింద్యారాణి దేవి కాంస్య పతకం సాధించింది. మొత్తం 199 కిలోల బరువు ఎత్తి మూడో స్థానంలో నిలిచిన ఆమె భారత ఖాతాలో మరో పతకాన్ని చేర్చింది. ఈ విభాగంలో నైజీరియాకు చెందిన రఫియాత్ ఫోలాషాడే లావల్ 229 కిలోలతో స్వర్ణం సాధించగా, కెనడాకు చెందిన ఆన్ సోఫీ టాషెరో రజత పతకం దక్కించుకుంది. అటు బాక్సింగ్ రింగ్‌లోనూ భారత బాక్సర్లు విజయాల పరంపర కొనసాగిస్తున్నారు. సోమవారం జరిగిన వేర్వేరు బౌట్లలో సచిన్ సివాచ్, అంకుశ్, సాక్షి చౌదరి తమ ప్రత్యర్థులను ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించారు. ముగ్గురు బాక్సర్ల ప్రదర్శనతో భారత జట్టుకు మరో పతకాల ఆశలు పెరిగాయి.

మొత్తంగా కామన్వెల్త్ క్రీడల్లో భారత్ అన్ని విభాగాల్లో సమిష్టి ప్రదర్శన కనబరుస్తోంది. పారా అథ్లెటిక్స్‌లో చారిత్రక స్వర్ణం, అథ్లెటిక్స్‌లో రికార్డు రజతం, వెయిట్‌లిఫ్టింగ్‌లో వరుస పతకాలు, బాక్సింగ్‌లో విజయాలతో భారత బృందం ఉత్సాహంగా ముందుకు సాగుతోంది. ప్రస్తుతం భారత్ రెండు స్వర్ణాలు, ఐదు రజతాలు, మూడు కాంస్య పతకాలతో మొత్తం 10 పతకాలు సాధించి పతకాల పట్టికలో ఎనిమిదో స్థానంలో కొనసా గుతోంది. రానున్న రోజుల్లో మరిన్ని ఈవెంట్లు మిగిలి ఉండటంతో భారత పతకాల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తు న్నాయి.

# విండీస్ ఆల్‌రౌండర్ జస్టిన్ గ్రీవ్స్ సరికొత్త చరిత్ర



టెస్టు క్రికెట్ చరిత్రలో ఎన్నడూ చూడని ఒక అపూర్వ ఘట్టానికి ట్రినిడాడ్ మైదానం వేదికైంది. పాకిస్థాన్‌తో జరుగుతున్న మొదటి టెస్టు మ్యాచ్ మూడో రోజు ఆటలో వెస్టిండీస్ స్టార్ ఆల్‌రౌండర్ జస్టిన్ గ్రీవ్స్ సంచలన బౌలింగ్ ప్రదర్శనతో అదరగొట్టాడు. వరుసగా ఐదు ఓవర్లలో ఒక్క పరుగు కూడా ఇవ్వకుండా ఐదు వికెట్లు తీశాడు. దీంతో అంతర్జాతీయ టెస్టు క్రికెట్ 148 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో ఈ ఘనత సాధించిన ఏకైక బౌలర్‌గా గ్రీవ్స్ రికార్డులకెక్కాడు. బలమైన స్థితిలో ఉన్న పాకిస్థాన్ ఇన్నింగ్స్‌ను గ్రీవ్స్ తన అద్భుతమైన స్వింగ్ బౌలింగ్‌తో కకావికలం చేశాడు. కేవలం 27 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు పడగొట్టడం ద్వారా తన కెరీర్ బెస్ట్ బౌలింగ్ గణాంకాలను నమోదు చేశాడు. గతంలో ఇంగ్లాండ్ దిగ్గజ పేసర్ స్టువర్ట్ బ్రాడ్ 2016లో జోహ్యాన్నెస్‌బర్గ్ వేదికగా దక్షిణాఫ్రికాపై వరుసగా 4 వికెట్ మెయిడెన్ ఓవర్లు వేసి నమోదు చేసిన ఆల్ టైమ్ రికార్డును గ్రీవ్స్ బద్దలు కొట్టాడు. గ్రీవ్స్ ధాటికి పాకిస్థాన్ 282 పరుగులకే కుప్పకూలింది. దీంతో విండీస్ జట్టుకు తొలి ఇన్నింగ్స్‌లో 29 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. ఈ అద్భుత రికార్డుతో జస్టిన్ గ్రీవ్స్.. ప్రపంచ క్రికెట్‌లో మరోసారి చర్చనీయాంశంగా మారాడు. 2025 డిసెంబర్‌లో న్యూజిలాండ్‌పై నాలుగో ఇన్నింగ్స్‌లో 202 పరుగులతో అజేయంగా నిలిచి, ప్రపంచ దృష్టిని ఆకర్షించిన అతడు, గతేడాది శ్రీలంకపై 180 పరుగులు చేసి బ్యాటర్‌గా తన సత్తా చాటాడు. ఇప్పుడు బౌలింగ్‌లోనూ ప్రపంచ రికార్డు సృష్టించి, వెస్టిండీస్‌లో కీలక ఆల్‌రౌండర్‌గా తన స్థానాన్ని స్థిరపరుచుకున్నాడు. గ్రీవ్స్ సంచలన బౌలింగ్ చేసినప్పటికీ, మ్యాచ్‌లో పాకిస్థాన్ విజయావకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్ మూడో రోజు ఆట ముగిసే సమయానికి 126 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ప్రస్తుతం విండీస్ ఓవరాల్‌గా 155 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఒకవేళ విండీస్ టెయిలెండర్లు పట్టుదలతో బ్యాటింగ్ చేసి.. 250కి పైగా లక్ష్యాన్ని పాక్‌కు నిర్దేశిస్తే మ్యాచ్ ఆసక్తికరంగా మారనుంది. అపుడు ఇరు జట్లకూ సమాన విజయావకాశాలు ఉంటాయి.

# అభిషేక్ బలహీనత ప్రత్యర్థులకు తెలిసిపోయింది

- అభిషేక్ శర్మపై కృష్ణమాచారి శ్రీకాంత్ వ్యాఖ్యలు



అభిషేక్ శర్మ .. ఐపీఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున మెరుపులు మెరిపించి, ఆపై భారత్ తరపున కూడా సత్తాచాటిన ఈ ప్లేయర్ ప్రస్తుతం ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్నాడు. యూకే టూర్ సహా.. ఇటీవల జింబాబ్వే పర్యటనలోనూ అతడు ఆశించిన మేర రాణించలేకపోయాడు. దీంతో అతడిపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. 2-3 మ్యాచ్‌లలో సరిగ్గా ఆడలేదనే కారణంతా టీ20 ప్రపంచకప్ 2026 హీరో సంజూ శాంసన్‌ను జట్టు నుంచి తప్పించినప్పుడు.. అభిషేక్‌కు ఎందుకు మినహాయింపు ఇస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇదే విషయంపై టీమిండియా మాజీ చీఫ్ సెలక్టర్ కృష్ణ మాచారి శ్రీకాంత్ స్పందించారు. అభిషేక్ విషయంలో కఠిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని క్రిస్ శ్రీకాంత్ వ్యాఖ్యానించారు. "టీ20 ప్రపంచ కప్ 2026 నుంచే ప్రత్యర్థులు అభిషేక్ శర్మ ఆట తీరును పసిగట్టేశారు. అతడి బలహీనతను గుర్తించి, ఎలా కట్టడి చేయాలో తెలుసుకున్నారు. పరుగులు చేయడంలో ఇబ్బంది పడుతున్న అభిషేక్ విషయంలో సెలక్టర్లు కఠినమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని నాకు అనిపిస్తోంది. సంజూ శాంసన్‌కు మళ్లీ అవకాశం లభిస్తుందని భావిస్తున్నా" అని శ్రీకాంత్ పేర్కొన్నారు. ఇదే సమయంలో మయాంక్ యాదవ్‌పై ఆయన ప్రశంసలు కురిపించారు. "మయాంక్ యాదవ్ 3 మ్యాచ్‌లు ఆడటం బాగుంది. అతడి గురించి నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ కుర్రాడు నిలకడగా రాణిస్తాడనే నమ్మకం ఉంది. అతనికి భారత క్రికెట్‌లో ఉజ్వల భవిష్యత్ ఉంది. అశోక్ శర్మ కూడా రాణిస్తున్నాడు. ప్రతిభావంతులైన యువ ఆటగాళ్లకు భారత టీమ్ మేనేజ్‌మెంట్ అండగా ఉండాలి" అని క్రిస్ శ్రీకాంత్ వివరించారు. కాగా ఇటీవల జింబాబ్వేతో ముగిసిన టీ20 సిరీస్‌లో అభిషేక్ దారుణ ప్రదర్శ చేశాడు. 3 ఇన్నింగ్స్‌ల్లో కలిపి కేవలం 11 రన్స్ మాత్రమే చేశాడు. ఈ మూడు మ్యాచ్‌లల్లో బ్లెస్సింగ్ ముజరబాని బౌలింగ్‌లోనే అతడు ఔట్ అయ్యాడు. అంతకుముందు ఐర్లాండ్, ఇంగ్లాండ్‌లతో జరిగిన సిరీస్‌ల్లో అభిషేక్ పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. మొత్తంగా అతడు గత 10 ఇన్నింగ్స్‌ల్లో 191 పరుగులు మాత్రమే చేశాడు.

# తెలుగు తేజం సిల్వర్ షో

## వెయిట్‌లిఫ్టింగ్‌లో అజయ బాబుకు రజతం

## గ్లాస్గో 2026 కామన్‌వెల్త్ క్రీడలు



గ్లాస్గో (స్కాట్లాండ్): గ్లాస్గో కామన్‌వెల్త్ క్రీడల్లో తెలుగు వెలుగు. తెలుగు తేజం, విజయనగరం జిల్లాకు చెందిన వల్లూరి అజయ బాబు వెయిట్‌లిఫ్టింగ్‌లో రజత పతకం సాధించాడు. సోమవారం అర్ధరాత్రి దాటాక జరిగిన పురుషుల 79 కేజీల వెయిట్‌లిఫ్టింగ్‌లో వల్లూరి అజయ బాబు పతక ప్రదర్శన కనబరిచాడు.

స్నాచ్‌లో 149 కేజీలు, క్లీన్ అండ్ జెర్క్‌లో 181 కేజీలు ఎత్తిన అజయ బాబు.. ఓవరాల్‌గా 330 కేజీలు ఎత్తిపడేశాడు. 331 కేజీలతో మలేషియా వెయిట్‌లిఫ్టర్ మహ్మద్ హిదయత్ పసిడి పతకం సాధించాడు. స్నాచ్‌లో 149 కేజీలతో అజయ బాబు ముందంజలో నిలువగా.. 147 కేజీలతో హిదయత్ తర్వాతి స్థానంలో ఉన్నాడు. కానీ క్లీన్ అండ్ జెర్క్‌లో హిదయత్ 184 కేజీలు అవలీలగా ఎత్తాడు. దీంతో స్నాచ్‌లో లోటును అధిగమించి అజయ బాబును వెనక్కి నెట్టాడు. ఇంగ్లాండ్ వెయిట్‌లిఫ్టర్ క్రిస్ ముర్రే 325 కేజీలతో కాంస్య పతకం సొంతం చేసుకున్నాడు. ?ఇక పురుషుల హై జంప్‌లో సర్వేశ్ అనిల్ కుశారె సైతం రజత పతకం సాధించాడు. ఫైనల్లో 2.25 మీటర్ల జంప్‌తో సర్వేశ్ రెండో స్థానంలో నిలిచాడు. జమైకా అథ్లెట్ 2.25 మీటర్లతో పసిడి పతకం సాధించాడు. సర్వేశ్, జమైకా అథ్లెట్ సమవుజ్జీలుగా నిలిచినా.. తక్కువ ఫెయిల్యూర్స్ (కౌంట్‌బ్యాక్ రూల్) ప్రాతిపదికన జమైకా అథ్లెట్‌కు పసిడి పతకం అందించారు.

# సీనియర్ సినీ నటి పావలా శ్యామల కన్నుమూత



ప్రముఖ సినీ నటి, క్యారెక్టర్ ఆర్టిస్ట్ పావలా శ్యామల కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె, హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. అర్ధరాత్రి దాటాక తీవ్రమైన గుండెపోటు రావడంతో మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ప్రస్తుతం ఆమె భౌతికకాయాన్ని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు సాగిన తన సినీ ప్రయాణంలో పావలా శ్యామల 250కి పైగా చిత్రాలలో నటించారు. 1985లో వచ్చిన 'బాబాయ్ అబ్బాయ్' చిత్రంతో వెండితెరకు పరిచయమైనప్పటికీ, కె. విశ్వనాథ్ దర్శకత్వంలోని 'స్వర్ణకమలం' సినిమాతో ఆమెకు మంచి గుర్తింపు లభించింది. ఆ తర్వాత 'ఖడ్గం', 'ఆంధ్రావాలా', 'అతడు', 'గోలీమార్' వంటి అనేక విజయవంతమైన చిత్రాల్లో తనదైన సహజ నటనతో, కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను అలరించారు.

ఏపీలోని గుంటూరు జిల్లా అమరావతిలో 1951లో జన్మించిన శ్యామల అసలు పేరు నేతి శ్యామల. నటనపై ఆసక్తితో తొలుత రంగస్థల నటిగా, రేడియో ఆర్టిస్ట్‌గా ప్రస్థానం ప్రారంభించారు. ఆమె నటించిన 'పావలా' అనే నాటకం విశేష ప్రజాదరణ పొందడంతో అదే ఆమె ఇంటిపేరుగా స్థిరపడిపోయింది. తన అమాయకత్వంతో కూడిన నటనతో తెలుగు ప్రేక్షకుల్లో చెరగని ముద్ర వేశారు. ఆమె మరణవార్తతో తెలుగు సినీ పరిశ్రమలో

# రామ్ చరణ్ కి సర్జరీ సక్సెస్..

## వైద్య బృందంతో ఆకట్టుకుంటున్న స్పెషల్ ఫోటో!



ప్రముఖ డైరెక్టర్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రామ్ చరణ్ ఇటీవల నటించిన రూరల్ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ మూవీ పెద్ది. బాలీవుడ్ బ్యూటీ జాన్వి కపూర్ హీరోయిన్ గా నటించింది. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా రూ.400 కోట్ల క్లబ్లో చేరి సంచలన విజయం అందుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా షూటింగ్ సమయంలో ఆయన చేతి మణికట్టు వద్ద గాయమైంది. అయితే ఆ గాయం కారణంగా సినిమా షూటింగ్ నిలిపివేయకుండా ప్రమోషన్స్ లో కూడా పాల్గొని సినిమా పట్ల తనకున్న నిబద్ధతను నిరూపించుకున్నారు. ప్రస్తుతం విరామం దొరకడంతో తన భార్య ఉపాసన , తల్లిదండ్రులు మెగాస్టార్ చిరంజీవి, సురేఖ కొణిదెలతో కలిసి కోయంబత్తూర్ కి బయలుదేరిన రామ్ చరణ్ గంగా హాస్పిటల్ లో ప్రముఖ వైద్య బృందం సమక్షంలో సర్జరీ చేయించుకున్నారు. కొత్తసినిమాలు ఈ మేరకు సర్జరీ విజయవంతం అయింది. ఈ విషయాన్ని పెద్ది మూవీ మేకర్స్ అధికారికంగా దిగ్గజ వైద్య నిపుణులతో రామ్ చరణ్ కలిసి దిగిన ఫోటోని ప్రత్యేకంగా పంచుకుంటూ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. "పెద్ది సినిమా షూటింగ్ సమయంలో రాంచరణ్ గాయపడినప్పటికీ నొప్పిని భరిస్తూ కీలకమైన సన్నివేశాల షూటింగ్ ను పూర్తి చేశారు. ఆయన వృత్తిపట్ల చూపిన అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకం" అని వృద్ధి సినిమాస్ కూడా పేర్కొంది. త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని చిత్ర బృందం ఆకాంక్షించింది. ఈ మేరకు పంచుకున్న ఫోటోలో రామ్ చరణ్ తో పాటు చేతి మణికట్టు వైద్య నిపుణులు అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నారు. ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎస్ రాజశేఖరన్, అంతర్జాతీయంగా పేరుపొందిన యూఎస్ మియామీకి చెందిన మణికట్టు స్పెషలిస్ట్ డాక్టర్ అలెంజాడ్రో బాడియా, డాక్టర్ ప్రవీణ్ భరద్వాజ్ లు.. సర్జరీ అనంతరం బెడ్ పై ఉన్న రామ్ చరణ్ తో కలిసి దిగిన ఫోటో ఇప్పుడు అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది. నిపుణుల సమక్షంలో ఆయనకు సర్జరీ దిగ్విజయంగా పూర్తయిన సందర్భంగా అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తూ.. వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఇటు రాంచరణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిసున్నారు.

## స్టన్నింగ్ మేకోవర్ : అగ్గి రాజేసిన రాశీ ఖన్నా లేటెస్ట్ ఫోటోషూట్



టాలీవుడ్, బాలీవుడ్‌లలో తనదైన నటన - గ్లామర్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కథానాయిక రాశీ ఖన్నా. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ అందాల భామ... తన లేటెస్ట్ ఫొటోషూట్‌లతో అభిమానులను అలరిస్తుంటుంది. తాజాగా రాశీ తన ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేసిన బ్లాక్ అండ్ బోల్డ్ లుక్ ఫోటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. నలుపు రంగు దుస్తుల్లో రాశీ ఖన్నా ఒలికించిన సొగసులు అభిమానులను, నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ప్రత్యేకమైన ఫొటోషూట్ కోసం ఈ దిల్లీ బ్యూటీ ధరించిన అవుట్‌ఫిట్... మేకప్ తన అందాన్ని మరింత రెట్టింపు చేశాయి. ఫర్ యువర్ రిఫరెన్స్! అనే క్యాప్షన్‌తో పాటు తన స్టైలిస్ట్ శీఫా జె గిలానీ, మేకప్, హెయిర్ అండ్ ఫొటోగ్రఫీ టీమ్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ -టేక్స్ ఏ విలేజ్-అని పోస్ట్ చేశారు. బ్లాక్ డ్రెస్‌లో రాజసం ఉట్టిపడేలా రాశీ ఇచ్చిన ఫోజులు, స్టైలింగ్ న భూతో నభవిష్యతి అన్నట్లుగా ఉన్నాయని అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ ఫొటోలు పోస్ట్ చేసిన కొద్ది నిమిషాల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అందాల రాశీఖన్నా అభిమానులు, నెటిజన్లు వేల సంఖ్యలో లైకులు, కామెంట్లతో రీ-పోస్ట్‌లు చేస్తున్నారు.-నలుపు రంగు ఇంత అందంగా ఎప్పుడూ లేదు-, -బాలీవుడ్, టాలీవుడ్‌లలో ఒక కొత్త సంచలనం-,-10 అవుట్ ఆఫ్ 10- అంటూ నెటిజన్లు కామెంట్ల సెక్షన్‌లో హార్ట్, ఫైర్ ఎమోజీలతో రాశీ గ్లామర్‌ను ఆకాశానికెత్తేస్తున్నారు. గత కొన్ని రోజులుగా విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ తన యాక్టింగ్ స్కిల్స్‌తో మెప్పిస్తున్న రాశీ ఖన్నా, ఇలాంటి ఫ్యాషన్ షూట్స్‌తో తన గ్లామర్ కోణాన్ని కూడా ఆవిష్కరిస్తోంది. ట్రెండ్‌కు తగ్గట్లుగా పర్ఫెక్ట్ ఫ్యాషన్ సెన్స్‌తో కనిపిస్తూ కుర్రకారు హృదయాలను కొల్లగొడుతోంది. ముఖ్యంగా యువతలోఈ బ్యూటీకి ఉన్న క్రేజ్ ఈ ఫొటోలకు వస్తున్న రెస్పాన్స్ చూస్తే స్పష్టంగా అర్థమవుతోంది.

## 'అబ్జెక్షన్ మై లార్డ్'ను చిరంజీవి మెచ్చుకున్నారు... చాలా హ్యాపీ!: శ్రీకాంత్



"మా 'అబ్జెక్షన్ మై లార్డ్' సిరీస్‌ను చూసి మెగాస్టార్ చిరంజీవిగారు చాలా బాగుందని మెచ్చుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది" అని ప్రముఖ నటుడు శ్రీకాంత్ అన్నారు. జీ5 ఓటీటీ వేదికగా రానున్న ఈ ఒరిజినల్ సిరీస్ ప్రివ్యూ ఈవెంట్‌లో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని పంచుకున్నారు. శ్రీకాంత్, అనన్య శర్మ, ముఖేష్ రిషి, స్నేహాల్, సమీర్ ప్రధాన పాత్రలలో నటించిన ఈ సిరీస్‌కు 'నోటరీ పరశురాం' అనేది ట్యాగ్‌లైన్. 7 ఎపిసోడ్ల ఎమోషనల్ కోర్ట్ రూమ్ డ్రామాగా రూపొందిన ఈ సిరీస్ జూలై 31 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కానుంది. డ్రీమ్ హౌస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజ్‌కుమార్ ఆకెళ్ల నిర్మించగా, సంతోష్ అయ్యప్పన్ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, "జీ5తో నాకు మంచి అనుబంధం ఉంది. వారితో ఇది నా మూడో వెబ్ సిరీస్. సినిమాల కన్నా సిరీస్‌లకు ఎక్కువ కష్టపడాలి, కానీ చాలా ఎంజాయ్ చేస్తూ పనిచేశాను. ఇందులో నాకు మంచి పాత్ర దొరికింది. దర్శకుడు సంతోష్ చాలా క్లారిటీతో ఈ సిరీస్‌ను అద్భుతంగా తీర్చిదిద్దారు. నిర్మాత రాజ్ కుమార్ ఎక్కడా రాజీ పడకుండా సపోర్ట్ చేశారు. సిరీస్ అవుట్‌పుట్ చూశాక మేమంతా ఫిదా అయ్యాం. ముఖేష్ రిషి గారు కేవలం నటుడే కాదు, స్వచ్ఛమైన మనసున్న వ్యక్తి. ఈ సిరీస్ కోసం అందరూ ఎంతో కష్టపడ్డారు. చిరంజీవి గారు కూడా చూసి బాగుందని చెప్పడంతో మా కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కినట్లయింది" అని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. నటుడు ముఖేష్ రిషి మాట్లాడుతూ, "ఈ సిరీస్ కోసం శ్రీకాంత్ గారు రోజుకు 18 గంటలు పనిచేశారు. ఆయన డెడికేషన్ అమోఘం. జూలై 31న కుటుంబంతో కలిసి ఈ సిరీస్‌ను చూడండి" అని కోరారు. మరో నటుడు సమీర్ మాట్లాడుతూ, "ఇది వెబ్ సిరీస్ కాదు, ఒక వెబ్ ఫిలిం. శ్రీకాంత్ లాంటి ప్రొడ్యూసర్స్ హీరో లేకపోతే ఇది పూర్తయ్యేది కాదు. ఆయన ఒక డైరెక్టర్స్ యాక్టర్. జూలై 31న ప్రేక్షకులు ఒక విజువల్ ఫీస్ట్ చూడబోతున్నారు" అని అన్నారు. దర్శకుడు సంతోష్ అయ్యప్పన్ మాట్లాడుతూ, "ఈ సిరీస్ షూటింగ్‌ను కేవలం 19 రోజుల్లో పూర్తి చేశాం. శ్రీకాంత్ గారు, ముఖేష్ రిషి గారు, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల సహకారం వల్లే ఇది సాధ్యమైంది. నిర్మాత రాజ్ కుమార్, జీ5 టీమ్ ఇచ్చిన స్వేచ్ఛతోనే ఇంత వేగంగా, నాణ్యంగా సిరీస్‌ను పూర్తి చేయగలిగాం" అని తెలిపారు.

## ఓటీటీలోకి వస్తున్న సత్యదేవ్ 'రావు బహదూర్'..




టాలీవుడ్ హీరో సత్యదేవ్ ప్రధాన పాత్రలో, ప్రశాంత్ కుమార్ డి దర్శకత్వంలో తెరకెక్కిన పీరియడ్ సోషల్ డ్రామా 'రావు బహదూర్' డిజిటల్ విడుదల తేదీ ఖరారైంది. సినీ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో జులై 31 నుంచి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి రానుంది. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతోంది. సూపర్ స్టార్ మహేశ్ బాబుకు చెందిన జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో ఈ చిత్రం తెరకెక్కింది.

థియేటర్లలో విడుదలైన సమయంలో ఈ సినిమా వైవిధ్యమైన కథాంశం, సత్యదేవ్ బలమైన నటన, సాంకేతిక ప్రమాణాలతో ప్రేక్షకులు, విమర్శకుల నుంచి మంచి స్పందనను సొంతం చేసుకుంది. సత్యదేవ్ ప్రదర్శించిన నటన, దర్శకుడు మలిచిన ఉత్కంఠభరితమైన కథనం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ ద్వారా ఓటీటీలోకి వస్తుండటంతో ఈ సినిమా మరింత ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువ కోబోతోంది.



## 'ఆదర్శ కుటుంబం'లో నివేదా పేతురాజ్.. స్పెషల్ గ్లింప్స్‌తో సర్‌ప్రైజ్ ఇచ్చిన మేకర్స్

విక్టరీ వెంకటేష్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం' సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్ నివేదా పేతురాజ్ కూడా కీలక పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ విడుదల చేసిన ప్రత్యేక గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది.

మొదట నివేదా పేతురాజ్ ఈ సినిమాలో స్పెషల్ సాంగ్‌లో కనిపిస్తారనే ప్రచారం జరిగింది. అయితే ఆ వార్తలకు చెక్ పెడుతూ మేకర్స్ విడుదల చేసిన గ్లింప్స్‌లో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నట్లు స్పష్టం చేశారు. వీడియోలో వెంకటేశ్ సరదా డైలాగ్‌లతో ఆకట్టుకోగా, నివేదా చిరునవ్వుతో ఎంట్రీ ఇచ్చి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. గ్లింప్స్‌లో వెంకటేశ్ ఇంటి నుంచి కోపంగా బయటకు వచ్చి, నేటి మహిళలపై సరదాగా వ్యాఖ్యలు చేస్తారు. అదే సమయంలో ఎదురుగా నివేదా పేతురాజ్ నవ్వుతూ కనిపించడంతో, "ఆడది అంటే ఇలా నవ్వాలి" అంటూ తన భార్య గురించి వెంకటేశ్ చెప్పే కామెడీ డైలాగ్ నవ్వులు పూయిస్తుంది. చివర్లో కమెడియన్ సత్య వచ్చి "ఊరుకో నాయనా.. ఇది మన ఆదర్శ కుటుంబం" అని చెప్పడంతో వీడియో ముగుస్తుంది. ఈ చిత్రంలో శ్రీనిధి స్వర్ణ కీలక పాత్రలో నటిస్తున్నారు. గ్లింప్స్‌ను బట్టి చూస్తే నివేదా పేతురాజ్ పాత్రకు కూడా కథలో ప్రత్యేక ప్రాధాన్యం ఉన్నట్లు తెలుస్తోంది. వెంకటేశ్ కెరీర్‌లో ఇది 77వ చిత్రం కాగా, నారా రోహిత్ మరో ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు.




## అభిమానులతో ప్రత్యేకంగా సమావేశమైన అల్లు అర్జున్.. ఫ్యాన్స్ కు కీలక సూచన!

నెట్టింట సాగే దుష్ప్రచారాలకు దూరంగా ఉండాలని అభిమానులకు బన్నీ హితవు

పాన్ ఇండియా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హైదరాబాద్‌లో తన అభిమానులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. యూసుఫ్‌గూడలోని శౌర్య భవన్‌లో 'అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్'ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా కొనసాగింది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 600 మందికి పైగా అభిమానులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన బన్నీ... సోషల్ మీడియాలో వ్యక్తమయ్యే అనవసరపు ట్రోల్స్, నెగెటివిటీపై పరోక్షంగా స్పందించారు. నెట్టింట సాగే దుష్ప్రచారాలను, వివాదాలను అస్సలు పట్టించుకోవద్దని అభిమానులకు హితవు పలికారు. సానుకూల ధోరణితో ముందుకెళుతూ, తమ సమయాన్ని, శక్తిని మంచి కార్యాలకే వినియోగించాలని పిలుపునిచ్చారు. అభిమానులు చూపుతున్న అమితమైన ఆప్యాయతకు బన్నీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వారితో కలిసి గ్రూప్ ఫొటోలు దిగుతూ ఎంతో ఉత్సాహంగా గడిపారు. నెగెటివిటీకి దూరంగా ఉండాలని అల్లు అర్జున్ ఇచ్చిన సందేశానికి సోషల్ మీడియాలోనూ ప్రశంసలు దక్కుతున్నాయి. ఈ సమావేశంతో అభిమానులకు, ఐకాన్ స్టార్‌కు మధ్య ఉన్న అనుబంధం మరింత బలపడింది.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com